మహబూబ్‌నగర్ వార్త

నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట



# ప్రణాళికా బద్ధంగా వరి కొనుగోలు కేంద్రాలు..

### వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



వ్యవసాయ అధికారులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**వనపర్తి, అక్టోబరు 25 ప్రభాతవార్త :** ప్రణాళికా బద్ధంగా వరి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో వానాకాలం వరి కొనుగోలు పై సమీక్ష సమావేశం నిర్వహించారు. సన్న రకం, దొడ్డు రకం ధాన్యం కొనుగోలు కేంద్రాలు వేరు వేరుగా పెట్టాలని ఎట్టి పరిస్థితుల్లో ఒకే కొనుగోలు కేంద్రంలో సన్న రకం, దోడ్డు రకం సేకరించడానికి వీలు లేదని ఆదేశించారు. ఆయా గ్రామా పరిధిలో ధాన్యం ఉత్పత్తిని బట్టి గ్రామంలో ఎన్ని కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి సన్న రకం ఎన్ని పెట్టాలి, దొడ్డు రకం ఎన్ని పెట్టాలి అనేది పకడ్బందీగా ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. పౌర సరఫరాల శాఖ, వ్యవసాయ శాఖ అధికారులు సమన్వయంతో ప్రణాళిక సిద్ధం చేయాలని రైతులకు ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని సూచించారు. ఏ రైతు తన ధాన్యాన్ని ఎక్కడ కొనుగోలు కేంద్రానికి తీసుకువెళ్ళాలి అనేది వ్యవసాయ విస్తీర్ణాధికారి ద్వారా రైతుకు సమాచారం వెళ్ళాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు లేకుండా అన్ని మౌలిక వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని, గన్ని బ్యాగులు, టార్పాలిన్ ల కొరత లేకుండా చూసుకోవాలని సూచించారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ యం.నగేష్, వ్యవసాయ శాఖ అధికారి గోవింద నాయక్, పి.డి డి ఆర్డిఏ ఉమాదేవి, పౌర సరఫరాల శాఖ అధికారి కాశీ విశ్వనాథ్, డి.యం సివిల్ సప్లై ఇర్ఫాన్, డి.పియం అరుణ తదితరులు పాల్గొన్నారు.

# ఖిల్లాలో కొత్తగా రెండు గ్రామ పంచాయతీలు

### ఆదేశాలు జారీ చేసిన జిల్లా కలెక్టర్



వసరం తండా నూతన గ్రామపంచాయతీ

**ఖిల్లాఘణపురం అక్టోబరు 25 ప్రభాతవార్త :** మండలంలో మరో రెండు కొత్త గ్రామపంచాయతీలను ఏర్పాటు చేస్తూ జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి గురువారం ఆదేశాలు జారీ చేశారు. మల్కిమియాన్ పల్లి పరిధిలోని సూర్య తాండా, దేవ బండ తండా, వసరం తండా మూడుతాండాలు విడదీస్తూ వసరం తండా పేరు మీద కొత్తగా నూతన గ్రామ పంచాయతీ ఏర్పాటుచేశారు. అదేవిధంగా వెనికి తండా నుండి ముందరి తండాను విడదీస్తూ ప్రత్యేకగ్రామపంచాయతీగా ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ గురువారం ఆదేశాలు జారీ చేశారు. ఏడాదిక్రితం జిల్లాలో గ్రామపంచాయతీలు ఏర్పాటుకు జనాభా కలిగి ఉన్న తాండాలను గుర్తించి కొత్త గ్రామపంచాయతీల ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపించారు. రెండు మాసాలక్రితం మండలంలో రెండు గ్రామపంచాయతీలను గుర్తిస్తూ గవర్నర్ గెజిట్ విడుదల చేశారు. గత నెలరోజులుగా కొత్త గ్రామ పంచాయతీలకు చెందిన జనాభాను విడదీస్తూ జనాభా ప్రాతిపదికన వార్డు సభ్యులను కేటాయించారు. ఆయా కొత్త గ్రామపంచాయతీలలో ఓటర్ జాబితాలను కూడా పంచాయతీ కార్యదర్శులు నోటీసు బోర్డులపై ఏర్పాటు చేసినట్లు జిల్లా అధికారులతో పాటు మండల స్థాయి అధికారులు తెలియజేశారు. కొత్త గ్రామ పంచాయతీల ఏర్పాటు పట్ల ఆయా గ్రామ పంచాయతీలకు చెందిన గిరిజనులు, గ్రామ ప్రజలు తమ హర్షాన్ని వ్యక్తం చేస్తున్నారు.

# పెండింగ్‌లో ఉన్న ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తులను పరిష్కరించాలి



అధికారుల తో మాట్లాడుతున్న కలెక్టర్ సంతోష్

**గద్వాల, అక్టోబరు ప్రభాతవార్త:** గ్రామస్థాయిలో పెండింగ్‌లో ఉన్న ఎల్‌ఆర్‌ఎస్‌దరఖాస్తులను పరిష్కరించేందుకు పంచాయితీకార్యదర్శులు, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు, ఇరిగేషన్ ఏఈలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ ఆదేశించారు. శుక్రవారం ఐ.డి.ఓ.లు, కాన్ఫరెన్స్ నందు గ్రామస్థాయిలో ఎల్.ఆర్.ఎస్ దనఖాస్తు పరిష్కారం అన్నిమండలాల ఆర్.ఐలు, ఎం.పి.ఓలు ఇరిగేషన్ ఎ.ఈలతో సమీక్షసమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లాకలెక్టర్ మాట్లాడుతూ, గ్రామస్థాయిలో పెండింగ్‌లో ఉన్న ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తులను సమర్థవంతంగా పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. పంచాయితీ సెక్రటరీ, ఆర్.ఐ, ఎ.ఈలు సమన్వయంతో పనిచేసి పెండింగ్ దరఖాస్తులను త్వరగా పూర్తిచేయాలని అన్నారు. వారంలో ఒకసారి ఈమూడు విభాగాల అధికారులు సమావేశమై పెండింగ్ దరఖాస్తుదారునికి కాల్‌చేసి వారి దరఖాస్తులపై అవసరమైన సమాచారం సేకరించుకొని వెంటనే పరిష్కరించాలన్నారు. సకాలంలో స్పందించని వారిని గుర్తించి ప్రత్యేక జాబితా తయారు చేయాలని అన్నారు. ఎం.పి.ఓ లు ప్రతి రోజు కనీసం 100 ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుదారులకు స్వయంగా కాల్ చేయాలన్నారు. పంచాయితీ సెక్రటరీ తమ పనులను సక్రమంగా నిర్వర్తించే ఈ విధంగా డి.పి.ఓ. కు సూచించారు. అసిస్టెంట్ ఇంజినీర్లు, రెవెన్యూఇన్‌స్పెక్టర్లు పరిధిలో ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల సంఖ్య ఎక్కువగా ఉన్నందున, వాటిని వేగంగా పూర్తిచేయాలన్నారు. ఆర్.ఐలు దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి ప్రోహిబిటెడ్ ల్యాండ్స్, కోర్టు కేసులు, ప్రభుత్వ భూములు, సీలింగ్ ల్యాండ్స్ అంశాలపై శ్రద్ధ వహించి నమోదుచేయాలన్నారు. భూములు నీటి వనరుల పరిధిలో ఉన్నాయా లేదా అనేది ఇరిగేషన్ అధికారులు పరిశీలించాలని సూచించారు. సర్వే నంబర్‌వారీగా వర్గీకరించి సులభంగా దరఖాస్తులను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి అధికారి వారికి కేటాయించిన లక్ష్యాలను వేగవంతంగా పొరపాట్లకు తావు లేకుండా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీనివాస రావు, డి.పి.ఓ శ్యాంసుందర్, ఇరిగేషన్ ఈ.ఈ శ్రీనివాస రావు, టౌన్ ప్లానింగ్ అధికారి కుర్మన్న, అన్ని మండలాల ఆర్.ఐలు, ఎం.పి ఓ లు. ఇరిగేషన్ ఎ.ఈ లు పాల్గొన్నారు.

# శ్రీకాంత్ గౌడ్ సరెండర్..

- స్వయంగా తన వాహనంలో విడిచిపెట్టిన మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్
- మహబూబ్‌నగర్ రూరల్ పోలీస్ స్టేషన్‌కు చేరుకున్న బీఆర్ఎస్ శ్రేణులు



లొంగిపోయిన శ్రీకాంత్ గౌడ్

**మహబూబ్‌నగర్ బ్యూరో, అక్టోబర్ 25, ప్రభాతవార్త:** మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ సోదరుడు శ్రీకాంత్ గౌడ్ పోలీసుల ఎదుట లొంగిపోవడం సంచలనంగా మారింది. మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని క్రిస్టియన్ పల్లి శివారులోని 523 సర్వే నెంబర్‌లోని ప్రభుత్వం భూమిని తప్పుడు ధ్రువీకరణ పత్రాలు సంతకాలతో ప్లాట్లుగా చేసి విక్రయాలు చేసిన వ్యవహారంలో నలుగురిపై ఎఫ్ఐఆర్ నమోదు అయిన సంగతి తెలిసిందే. మహబూబ్‌నగర్ రూరల్ పోలీస్ స్టేషన్‌లో పరిధిలోన కేసు నమోదు విచారణ చేపట్టిన పోలీసులు ముగ్గురిని రిమాండ్ చేశారు. అయితే ఏ4గా ఉన్న శ్రీకాంత్ గౌడ్ గత కొన్ని – మిగతా2లో..

# ప్రపంచంతో పోటీ పడేలా చేస్తాం..

- నైపుణ్యాలు అభివృద్ధి పరచి ఉద్యోగ అవకాశాలు కల్పించేలా అధునాతన కోర్సులు
- పరిశ్రమలకు అనుసంధానం చేసే విధంగా చర్యలు
- 65 ఐటిఐలలో అడ్వాన్స్ ట్రైనింగ్ సెంటర్‌ల ఏర్పాటు : మంత్రి శ్రీధర్‌బాబు
- మహబూబ్‌నగర్ బాలికల ఐటిఐలో సమీకృత బాలుర, బాలికల అధునాత సాంకేతిక కేంద్ర భవనానికి శంకుస్థాపన



బాలుర, బాలికల అధునాత సాంకేతిక కేంద్ర భవనానికి శంకుస్థాపన చేస్తున్న మంత్రి శ్రీధర్‌బాబు, చిత్రంలో ఎమ్మెల్యేలు, కలెక్టర్

**మహబూబ్‌నగర్ బ్యూరో, అక్టోబరు 25 ప్రభాతవార్త:** విద్యా ప్రమాణాలు పెంచి ప్రపంచస్థాయిలో పోటీపడే విధంగా నైపుణ్యాలు అభివృద్ధిచేసి విద్యార్థులకు ఉద్యోగఅవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం అధునాతన కోర్సులను అడ్వాన్స్ ట్రైనింగ్ సెంటర్‌లలో ప్రారంభిస్తున్నట్లు రాష్ట్ర ఐటి పరిశ్రమలు, శాసనసభా వ్యవహారాలశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. శుక్రవారం మహబూబ్‌నగర్ పట్టణంలో సమీకృత బాలుర, బాలికల అధునాతన సాంకేతిక కేంద్ర భవనం నిర్మాణానికి రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ మహబూబ్‌నగర్ కేంద్రంలో రూ.9 కోట్ల 48 లక్షలు రాష్ట్ర ప్రభుత్వం వాటాగా భవన నిర్మాణం, విద్యుత్ సరఫరా, త్రాగునీటి సరఫరాకు, టాటటా కన్స లైటెన్సీ సంస్థ రూ.62కోట్లతో అధునాతన కోర్సులకు సంబంధించిన పరికరాలు, సాఫ్ట్‌వేర్ యంత్రాలు ఏర్పాటు చేస్తుందని అన్నారు. నవంబర్ నుండి బాలికలకు ఆరు అధునాతన కోర్సులలో శిక్షణ ప్రారంభం అవుతుందని తెలిపారు. అస్తవ్యస్తంగా ఉన్న రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టి ఉన్న నిధులతో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రభుత్వం అమలు చేస్తున్నట్లు తెలిపారు. విద్య, వైద్య రంగాలకు ప్రభుత్వం ప్రాధాన్యత నిస్తున్నట్లు తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా పోటీపడేలా సాధికారత తీసుకురావాలని విద్యార్థులలో నైపుణ్యాలను పెంచే కార్యక్రమాలను ప్రభుత్వం చేపట్టిందని అన్నారు. పరిశ్రమలు అనేకం వస్తున్నాయి. డిగ్రీలు చేసి వస్తున్నారు. డిగ్రీ, పిజిలు చేసిన విద్యార్థులకు పరిశ్రమలు ఉన్నా ఉద్యోగాలు రావడం లేదు ఐటిఐలలో 33 ట్రేడ్‌లలో చదువు చెబుతున్నారు. పరిశ్రమలకు, చదువుకున్న వారికి మధ్య అనుసంధానం చేసి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు స్కిల్ యూనివర్సిటీని హైద్రాబాద్‌లో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. హైద్రాబాద్‌లో ఏర్పాటు చేసి ప్రారంభించిన యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీలో పరిశ్రమలకు అవసరమయ్యే నైపుణ్యాన్ని అభివృద్ధి చేసే కోర్సులలో శిక్షణనిచ్చి ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు తెలిపారు. జిల్లా కేంద్రాల్లో స్కిల్ యూనివర్సిటీ విభాగం వచ్చే విద్యా సంవత్సరం నుండి ప్రారంభం చేసేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. పాలమూరు యూనివర్సిటీ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. యూనివర్సిటికి విసిని 5,6 సంవత్సరాలు నియమించలేదని, యూనివర్సిటికి కావలసిన మౌలిక సౌకర్యాలు, నిధులు మంజూరు చేయక చిన్నచూపు చూశారని అన్నారు. యూనివర్సిటీల విద్యార్థుల ఆలోచనలు చిన్న, మధ్య తరహా పరిశ్రమల ఏర్పాటుకు, కొత్త వంగడాలు పరిశోధనల ఏర్పాటుకు పిపిపి మోడ్‌లో ఇన్‌క్యూబేషన్ సెంటర్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. మనకున్న మానవ వనరులు ప్రపంచ స్థాయిలో ధీటుగా ఎదుర్కొనేలా అడ్వాన్స్ ట్రైనింగ్ సెంటర్లను ఏర్పాటు, అధునాతన కోర్సులు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కోర్సులు ఐటిఐ స్థాయి నుండి మొదలు పెడుతున్నట్లు తెలిపారు. టాటా టెక్నాలజీ సంస్థ రూ. 2200ల కోట్లతో రాష్ట్ర ప్రభుత్వం రూ. 400ల కోట్లు వెచ్చించి రాష్ట్ర వ్యాప్తంగా 65 ఐటిఐలలో ఆరు అధునాతన కోట్లు ఒక సంవత్సరం, రెండు సంవత్సరాల వ్యవధి గలవి ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. టాటా కన్సల్టెన్సీ సంస్థ శిక్షణ ఇచ్చి ఈ కోర్సులో ఉత్తీర్ణులైన విద్యార్థులకు రాష్ట్రంలో జాతీయ స్థాయిలో బహుళ జాతి కంపెనీల్లో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని తెలిపారు. బికాం, ఇంజనీరింగ్ 2వ సంవత్సరం విద్యార్థులకు బ్యాంకింగ్, ఫైనాన్షియల్, ఇన్సూరెన్స్ రంగాల్లో ఇంటర్న్షిప్ చేసిన వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. బిఎస్‌సి లైఫ్ సైన్సెస్ వారికి ఫార్మా కంపెనీలలో ఉద్యోగాలు కల్పించనున్నట్లు తెలిపారు. పారిశ్రామిక రంగానికి విద్యను అనుసంధానం చేసే కార్యక్రమాలు అందించేందుకు అడుగులు వేస్తున్నట్లు తెలిపారు. ఇటీవలనే రాష్ట్రంలో 28 నియోజకవర్గాల్లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలకు శంకుస్థాపన చేసినట్లు తెలిపారు. పాఠశాల, ఉన్నత విద్యకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందన్నారు. 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని చెప్పిన ప్రభుత్వం ఏర్పాటైన 10 నెలల్లో నెలకు సగటున 5 వేల ఉద్యోగాల చొప్పున రూ. 50 వేల ఉద్యోగాలు భర్తీ చేశామని చెప్పారు. గత ప్రభుత్వం 10సంవత్సరాల కాలంలో 40వేల ఉద్యోగాలు కూడా రాలేదని అన్నారు. గ్రూప్1, 2పరీక్షలు ప్రభుత్వం నిర్వహించాలని చర్యలు తీసుకుంటోందన్నారు. ఫిబ్రవరిలో గ్రూప్1 ప్రకటనచేసి అక్టోబర్ నెలలో పరీక్ష నిర్వహిస్తుంటే ప్రతిపక్షాలు ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహించి అడ్డుకునే ప్రయత్నం చేశాయన్నారు. 9 నెలల్లో లేని అనుమానాలు పరీక్షకు 3 రోజుల ముందు అభ్యర్థుల్లో సృష్టించే ప్రయత్నం చేశారని అన్నారు. 2005లో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నిర్వహించి తిరిగి గ్రూప్ 1 నిర్వహిస్తుంటే అడ్డుకునే ప్రయత్నం చేయటం దురదృష్టం, బాధాకరం అన్నారు. లోపాలు ఉంటే సవరణ చేసుకుంటాం. పిల్లల బంగారు భవిష్యత్తుకు ఉపాధికల్పించే కార్యక్రమాలు, సంక్షేమకార్యక్రమాలు ప్రభుత్వం అమలుచేస్తుందన్నారు. 10 సంవత్సరాలలో చేయలేని కార్యక్రమాలు పది నెల్లో చేస్తున్నామని, ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ముందుకు వెళ్తున్నట్లు తెలిపారు. మీ భవిష్యత్తు మా బాధ్యత. చదువుకోండి పరిశ్రమలు రావాలి ఉద్యోగాలు కల్పించాలని ప్రభుత్వం సంకల్పం అన్నారు. ప్రభుత్వం 200యూనిట్ల వరకు ఉచితకరెంటు, మహిళలకు ఆర్టీసిబస్సుల్లో ఉచిత ప్రయాణం, 17వేలకోట్లతో లక్షా 50 వేల వరకు రైతులకు రుణమాఫీ, 10లక్షలవరకు రాజీవ్ ఆరోగ్యశ్రీ భీమాసౌకర్యం ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. దేవరకద్రలో పారిశ్రామిక వాడల ఏర్పాటుకు జిల్లా కలెక్టర్ ప్రతిపాదనలు సమర్పించాలని అన్నారు. మహిళలు సంబంధించిన పారిశ్రామిక వాడలు ఏర్పాటు చేసి మహిళల్ని లక్షాధికారుల్ని చేయాలన్నది ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పరిశ్రమలు వస్తే ఉపాధి వస్తుంది. ఉపాధి –మిగతా3లో..

# ఉపాధి హామీ పనులను వేగవంతం చేయండి

- ఎక్కువ నిధులు రాబట్టేలా చూడండి
- తండాల్లో జీపీ బిల్డింగులు కట్టండి
- అధికారులకు అనిరుధ్‌రెడ్డి దిశానిర్దేశం



ఉపాధి హామీ సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

**జడ్చర్ల, అక్టోబరు25 ప్రభాతవార్త:** నియోజకవర్గంలో చేపట్టనున్న ఉపాధి హామీ పనులను మరింత వేగవంతం చేయాలని, ప్రతి గ్రామంలోనూ ప్రజలకు పనులు కల్పించాలని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. మెటీరియల్ కాంపొనెంట్ కలిపి చేసే పనుల్లో భాగంగా తండాల్లో గ్రామపంచాయతీ భవనాల నిర్మాణానికి, సిసిరోడ్ల ఏర్పాటుకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఎంపిడిఓలు, ఉపాధి హామీ ఏపీఓలు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఇంజనీరింగ్ కన్సల్టెంట్లతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో అనిరుధ్‌రెడ్డి మాట్లాడుతూ, ఉపాధి హామీ పథకంలో నిధులకు పరిమితి ఉండదని, ఎంతవాడుకుంటే అంతస్థాయిలో నిధులు వచ్చే అవకాశం ఉండడంతో నియోజకవర్గానికి వీలైనంత ఎక్కువ నిధులు వచ్చేలా బడెట్‌ను రూపొందించాలని అధికారులను కోరారు. నియోజకవర్గంలో రూ.57వేల జాబ్‌కార్డులు ఉండగా, 93వేల మంది కూలీలు ఉన్నారని, గత ఆర్థిక సంవత్సరంలో జడ్చర్ల అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని 6 మండలాల్లో రూ.43కోట్ల మేరకు ఉపాధి హామీ పనులు జరగగా ఈఆర్థిక సంవత్సరంలో గత ఏప్రిల్ నుంచి ఇప్పటివరకు రూ.32 కోట్ల మేరకు పనులు పూర్తయ్యాయని అధికారులు ఈసందర్భంగా ఎమ్మెల్యేకు వివరించారు. ఉపాధి హామీ పథకంలో ఉన్న 40శాతం మెటీరియల్ కాంపొనెంట్‌ను ఉపయోగించుకుని నిర్మాణాత్మకమైన పనులు కూడా చేపట్టే అవకాశం ఉందని అనిరుధ్‌రెడ్డి గుర్తు చేశారు. ఈ నిధులతో ఎక్కువగా తండా పంచాయతీల్లో పంచాయతీ భవనాలను నిర్మించాలని, అవసరమైన ప్రతి చోటా సిసి రోడ్లను నిర్మించడానికి కూడా చర్యలు తీసుకోవాలని సూచించారు. దీంతో పాటుగా మట్టి రోడ్లు నిర్మించాల్సిన అవసరం ఉన్నచోట వాటిని నిర్మించాలని కోరారు. గతంలో ఉపాధి కూలీలకు ప్రతివారం కూలీ డబ్బులు – మిగతా4లో..

# సీఎం బందోబస్తు ఏర్పాట్లను పర్యవేక్షించిన జిల్లా ఎస్పీ



సీఎం పర్యటన ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎస్పీ

**నారాయణపేట టౌన్, అక్టోబరు 25 ప్రభాతవార్త :** మద్దూరు మండలానికి చెందిన కల్లపు సతీష్ దశదినకర్మ సందర్భంగా శనివారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి మద్దూరుకు వస్తున్నందున జిల్లా ఎస్పీ యోగేష్‌గౌతమ్ హెలిప్యాడ్ నుండి ఇంటి వరకు బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు. రోడ్డు బందోబస్తు, హెలిప్యాడ్ చుట్టూ బారికేడ్లు ఏర్పాటు, రూఫ్‌టాప్ సెంట్రీలను, పార్కింగ్ స్థలాలను పరిశీలించి, సీఎం కాన్వాయ్ తదితర ఏర్పాట్లను, మద్దూరు టౌన్‌లో ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎండి రియాజ్, కోస్గి సిఐ దస్రునాయక్, ఎస్‌బి సిఐ రామ్‌లాల్, ఎస్సై రామ్‌లాల్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# 65ఐటీఐ కళాశాలల్లో కొత్త కోర్సులు..

- ఇటీవలే 28యంగ్ ఇండియా ఇంటటిగ్రేడెట్ స్కూళ్లకు శంకుస్థాపన చేశాం..
- లోపాలుంటే సవరించుకుంటాం..
- గ్రూప్-1 అడ్డుకోవడం దురదృష్టకరం
- మహబూబ్‌నగర్ ఐటీఐ కళాశాలలో ఏటీసీ సెంటర్‌ను ప్రారంభించిన ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబు



మాట్లాడుతున్న మంత్రి శ్రీధర్ బాబు

**మహబూబ్‌నగర్ బ్యూరో, అక్టోబరు 25, ప్రభాతవార్త:** విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే బాధ్యత తమదేనని, వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తామని ఐటీ శాఖ మంత్రి దుద్దిల శ్రీధర్‌బాబు అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని పిల్లలమర్రి రోడ్డులోని ఐటీఐ కళాశాల ప్రాంగణంలో శుక్రవారం రూ.9.48కోట్లతో నిర్మిస్తున్న బాలురబాలికల అధునాతన టెక్నాలజీ సెంటర్ (ఏటీసీ) భవనానికి స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డితో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు. రానున్నమరోజుల్లో అధునాతన టెక్నాలజీతో కొత్త పరిశ్రమలు విస్తరించబోతున్నాయని, సాంకేతిక క్రమశిక్షణ అంతా ఐటీఐ స్థాయి నుంచే మొదలు కావాలనే ఉద్దేశంలో ఈ టెక్నాలజీ కోర్సులు ప్రారంభిస్తున్నామని చెప్పారు. ఈ క్రమంలోనే టాటా టెక్నాలజీ సంస్థ రూ.2200 కోట్లు, రాష్ట్ర ప్రభుత్వం రూ.400కోట్లు వెచ్చింది రాష్ట్రంలోని 65ప్రభుత్వం ఐటీఐ కళాశాలల్లో రెండు సంవత్సరాల వ్యవధి గల అధునాతన కోర్సులు ప్రారంభించనున్నట్లు ప్రకటించారు. ఇటీవలే 28యంగ్ ఇండియా ఇంటిగ్రేడెట్ స్కూల్స్‌కు శంకుస్థాపన చేసినట్లు తెలిపారు. రాష్ట్రంలో 2లక్షల ఉద్యోగాల భర్తీ కార్యాచరణలో భాగంగా 10నెలల్లోనే నెలకు 5వేల చొప్పున 50వేల ఉద్యోగాలు భర్తీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిక దక్కుతుందన్నారు. గ్రూప్ 1,2 పరీక్షలో నిర్వహించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ఫిబ్రవరి నెలలో గ్రూప్ -1 ప్రకటన చేసి అక్టోబర్ పరీక్ష నిర్వహిస్తుంటే ప్రతిపక్షాలు ధర్నాలు, రాస్తారోకోలే చేయడం సరికాదన్నారు. 9నెలల్లో లేని అనుమానాలు, పరీక్షకు 3రోజుల ముందే అభ్యర్థుల్లో సృష్టించేందుకు ప్రయత్నం చేశారని ఆరోపించారు. 2005లో కాంగ్రెస్ హయాంలో నిర్వహించిన గ్రూప్-1 పరీక్ష తిరిగి నిర్వహిస్తుంటే అడ్డకోవడం సరికాదన్నారు. లోపాలుంటే సరిచూసుకుంటాం కానా విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలొద్దన్నారు. 17వేల కోట్లతో లక్షా యాభై వేల వరకు రుణమాఫీ చేశామని, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 10లక్షల వరకు రాజీవ్ ఆరోగ్య శ్రీ భీమా సౌకర్యం కల్పించామని చెప్పారు. గత పదేండ్లలో బీఆర్ఎస్ హయాంలో 40వేల ఉద్యోగాలు చేపట్టలేదని విమర్శించారు. పేద విద్యార్థులు చదువుతున్న ఐటీఐని అంర్జాతీయ స్థాయికి తీసుకురావాలనే లక్ష్యంతో పాలమూరు యావత్ తెలంగాణకు ఆదర్శంగా నిలబడే కార్యక్రమం చేపట్టిన యెన్నం శ్రీనివాస్‌రెడ్డిని మంత్రి అభినందించారు. అనంతరం మంత్రి దివిటిపల్లి వద్ద ఐటి టవర్‌ను సందర్శించారు. స్థానికులకే ఉద్యోగాలు కేటాయించాలని అమర్‌రాజా కంపెనీ ప్రతినిధులను కోరారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు జి మధుసూదన్‌రెడ్డి, వాకిటి శ్రీహరి, వీర్లపల్లి శంకర్, మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, కలెక్టర్ విజయేంద్ర బోయి, అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌గౌడ్, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ బెక్కరి అనిత తదితరులు పాల్గొన్నారు.

# 21వ పశు గణన సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

### వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



గోడ పత్రికను చేసిన చేసిన జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**వనపర్తి, అక్టోబరు25 ప్రభాతవార్త :** జిల్లాలో 21వ పశు గణన సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్‌లో హాలులో జిల్లా పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో 21వ పశుగణన సర్వేకు సంబంధించిన గోడ పత్రికను జిల్లా అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 25వ తేదీ నుంచి వచ్చే ఏడాది ఫిబ్రవరి 28 వరకు అచల భారత పశు గణన కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని అన్ని రకాల పశువులను యాప్ ద్వారా గణించాల్సి ఉంటుంది. ఈ బృహత్తర కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరూ తమ ఇంటికి వచ్చే సిబ్బందికి పశువుల సమగ్ర సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఆవులు, గేదెలు, మేకలు, గొర్రెలు, కోళ్లు, కుక్కలు మొదలైన పశువుల లెక్కలు తేలాల్సి ఉంటుంది. అదనపు కలెక్టర్ రెవెన్యూ నగేష్, డిఆర్డిఒ పీడీ ఉమాదేవి, పశు సంవర్ధక శాఖ అధికారి వెంకటేశ్వర్లు, డి.పి.ఆర్.ఒ సీతారాం, తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు
# కనీస వేతనం అమలు చేయాలి

**అమరచింత అక్టోబరు 25 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ కార్యాలయంలో పారిశుద్ధ్య కార్మికులుగా పని చేస్తున్న కార్మి కులకు కనీస వేతనం 26000 ఇవ్వాలని తెలంగాణ మున్సిపల్ వర్క ర్స్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర నాయకులు మహంకాళి ప్రభాకర్ అన్నారు. శుక్రవా రం అమరచింత మున్సిపల్ కేంద్రంలోని పనిచేస్తున్న కార్మికులు హైదరాబాదులో జరిగే ధర్నాకు తరలి వెళ్లారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలలో మున్సిప ల్ కార్మికులను ప్రభుత్య ఉద్యోగులుగా గుర్తిస్తామని హామీ ఇచ్చిన ఇప్ప టి వారికి ప్రభుత్వం స్పందించడం లేదని ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం పిఆర్‌సిలో కనీసవేతనం 26000ఇవ్వాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ కార్యాలయంలో పనిచేస్తున్న కార్మికులకు ఒక్క పూట పని విధానం అమలు చేయాలని జీఓ నెంబర్ 60 ప్రకారం మున్సిపల్ కార్మికుల కేటగిరి వారిగా వేతనాలు అమలు చేయాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో హరికృష్ణ,తిప్పన్న, చిన్న కాకి శ్రీను, ప్రేమ్ కుమార్, అజేందర్ గౌస్ తదితరులు తరలి వెళ్లారు.


హైదరాబాదులో జరిగే ధర్నాకు బయలుదేరిన మున్సిపల్ కార్మికులు

## బాల్య వివాహాలు చేస్తే కఠిన చర్యలు తప్పవు

**అమరచింత అక్టోబరు 25 ప్రభాతవార్త :** తల్లిదండ్రులు తమ పిల్లలకు వయసు లేకుండా బాల్య వివాహాలు చేస్తే కఠిన చర్య లు తప్పవని వనపర్తి జిల్లా పంచాయతీ అధికారి,సురేష్ కుమార్ అన్నారు. శుక్రవారం అమరచింత మండల కేంద్రం లోని ఎంపీడీఓ కార్యాలయం లో మండల స్థాయి బాలల పరిరక్షణ కమిటీ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడు తూ, బాల్య వివాహాలు,బాల బాలికలపై వేదింపులకు ఎవ రైనా పాల్పడితే బాలల పరిం క్షణ కమిటీ వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని ఆయన వారిని కోరారు. అలాగే బాల్య వివా హాలను చేసిన ప్రోత్సహించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుం టామని ఆయన హెచ్చరించా రు. గ్రామ పట్టణాలలో బాల్య వివాహాలు అరికట్టడానికి యువత సహ కరించి అడ్డుకోవాలని ఆయ న వారిని కోరారు. గ్రామ పట్టణలలో బాలలపై అగైత్యాలు జరిగితే పోలీసులకు సమాచారం ఇవ్వా లని ఆయన కోరారు. అలాగే బాల్య వివాహాలు బాలల హక్కులను కాపాడుతామని అధికారులు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న డిపిఓ సురేష్ కుమార్

## ట్రాన్స్‌ఫార్మర్‌ను ఎత్తుకెళ్లిన దుండగులు పోలీసులకు ఫిర్యాదు

**ఆత్మకూరు అక్టోబరు 25 ప్రభాతవార్త :** ఆత్మకూరు మండలంలోని కుంటిపల్లి గ్రామ శివారులో గల ఎత్తిపోతల పథకానికి సంబంధించిన విద్యుత్ ట్రా న్స్‌ఫార్మర్‌ను గుర్తుతెలియని దుండగులు ఎత్తుకు వెళ్లడం తో ఆయకట్టు రైతులు శుక్ర వారం రోజు ఆత్మకూరు పోలీ స్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశా రు. గుంటుపల్లి గ్రామ సమీ పంలో గల డిస్ట్రిబ్యూటరీ ఆరు కెనాల్ దగ్గర దాదాపు 350 ఎకరాలకు సాగునీరు అందించేందుకు గాను ఏర్పా టు చేసినటువంటి విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను గురువారం ఆర్ధరాత్రి గుర్తుతెలియని దుండగులు అపహరించుకుపోవడంతో రైతుల పంటలు ఎండిపోయే పరిస్థి తులు దాపరిస్తాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై ఆత్మకూరు పోలీసులు తక్షణ మే స్పందించి దుండగులను గుర్తించి రైతులకు న్యాయం చేయాల్సిందిగా వారు విజ్ఞప్తి చేస్తున్నారు.


ట్రాన్స్‌ఫార్మర్ అపహరించుకుపోవడంతో ఖాళీగా ఉన్నటువంటి దిమ్మే

## మానవత్వం చాటుకున్న కాంగ్రెస్ నాయకులు

**లివర్ ఇన్ఫెక్షన్ బాధితునికి ఆర్థిక చేయూత తోమాలపల్లి కాంగ్రెస్ శ్రేణుల ఔదార్యం**

**పెబ్బేరు అక్టోబరు 25 ప్రభాతవార్త :** పెబ్బేరు మండలం తోమాలపల్లి గ్రామం మాజీ వార్డ్ సభ్యుడైనా టి.విష్ణు యాదవ్ లివర్ ఇన్ఫెక్షన్‌కు గురై గడిచి న కొన్ని రోజుల క్రితం హైద రాబాదులోని ఒక ప్రైవేట్ హాస్పిటల్లో చికిత్స చేసుకొని గ్రామానికి విచ్చేసిన అతన్ని నేడు పరామర్శించి, అతని ఆర్థిక పరిస్థితిని గూర్చి వాక బ్ చేసిన అనంతరం మానవ తా దృక్పదంతో గ్రామ మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్ ఆధ్వర్యంలో గ్రామ కాంగ్రెస్ నాయకులందరూ ఆర్థిక చేయూతగ 25,000 ప్రొగు చేసి బాధితుని అవసరాల నిమిత్తం అందజేశారు. అందుకు ఆయన కుటుంబ సభ్యులు అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్, తోమాలపల్లి గ్రామ అధ్యక్షులు ,రంగన్న యాదవ్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ రామన్ గౌడ్, రాములు నాయుడు, చంటి, అశోక్, ఉమేష్ గౌడ్, జి.ఎల్లస్వామి , మహాదేవయ్య, శీనుయాదవ్, బోరింగ్ శ్రీనివాసులు, జి.శివ కుమార్, బక్కన్న, తదితరులు పాల్గొన్నారు.


బాధితునికి నగదు అందచేస్తున్న కాంగ్రెస్ నాయకులు

## పత్తి ఏరడానికి చిన్నారులను కూలీలుగా తేవద్దు

**బిజినేపల్లి,అక్టోబరు 25 ప్రభాతవార్త :** పత్తి పంట పొలాల్లో పత్తి ఏరడానికి చిన్నారులను కూలీ లుగా తీసుకురావద్దని ఎస్సై కె. శ్రీనివాస్ సూచించారు. మండల కేంద్రంలో ఆటోలో వెళ్తున్న కూలీలకు ఎస్సై పలు సలహాలు, సూచనలు తెలియజేశారు. పాఠశాలకు వెళ్లే చిన్నారులను పత్తి తీసేందుకు తీసుకురావద్దని సూచించారు. ఆటో డ్రైవర్లు సైతం కెపాసిటికి మించి వా హనాల్లో కూలీలను తరలిం చవద్దని సూచించారు. లైసె న్స్ కలిగిన వ్యక్తులే వాహనా లను నడపాలని ప్రతి వాహనానికి ఇన్సూరెన్స్ తప్పక ఉండాలని సూచించారు. వాహనాలకు రాత్రివేళ ఖచ్చితంగా లైట్లు ఉండేలా చూసుకోవాలని కొందరు రెండింటిలో ఒకటి ఉన్నా వాహనాలు నడపడం సరికాదన్నారు. కూలీల తరలింపులో నిర్లక్ష్యం వహించి పెద్ద మొత్తంలో కూలీలను తరలించినట్లయితే చట్ట ప్రకారం వాహనాలను సీజ్ చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హెడ్‌కానిస్టేబుల్ సతీష్ తదితరులు పాల్గొన్నారు.


ఆటోలో వెళ్లే కూలీలకు డ్రైవర్లకు అవగాహన కల్పిస్తున్న ఎస్సై

## శ్రీకాంత్ గౌడ్ సరెండర్..

**మొదటి పేజీ తరువాయి భాగం..**

రోజులుగా బెయిల్ కోసం కోర్టులను ఆశ్రయించినప్పటికీ ఫలితం లేకపోవడంతో చేసేదేమి లేక లొంగిపోయారు. మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ తన సోదరుడిని స్వయంగా తన వాహనంలో తీసుకొచ్చి మహబూబ్‌నగర్ రూరల్ పోలీస్ స్టేషన్‌లో వదిలిపెట్టారు. కాగా శ్రీకాంత్ గౌడ్ లొంగి పోతున్న విషయం తెలుసుకున్న పలువురు బీఆర్ఎస్ నాయకులు పెద్ద ఎత్తున పోలీస్ స్టేషన్‌కు చేరుకున్నారు.

# నీటి బిల్లులు అడిగే నైతిక హక్కు కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదు..

**- భూత్పూర్ మున్సిపాలిటీ ఎదుట బీఆర్ఎస్ ధర్నా.. - నల్లా బిల్లులు రద్దు చేయాలని మేనేజర్‌కు వినతిపత్రం సమర్పణ..**

**భూత్పూర్,అక్టోబర్ 25,ప్రభాతవార్త :** తాటినీటిపై బిల్లులు అడిగే నైతిక హక్కు కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదని బీఆర్ఎస్ నాయకులు అన్నారు. ప్రజల కనీస అవసరాల్లో అతిముఖ్యమైన తాగునీటి కోసం గత ముఖ్యమంత్రి,బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ వేల కిలోమీటర్ల నుంచి మిషన్‌భగీరథ పేరిట నల్లాల ద్వారా ఇంటింటికి తాగు నీరందించారని,తాగునీటిపై బిల్లులు లేకుండా ఇంటింటికి మిషన్ భగీరథ మంచినీళ్లు అందించారని,కల్లబొల్లి మాటలు చెప్పి రాష్ట్రంలో అధికారం చేజిక్కించుకున్న కాంగ్రెస్ ఉచితంగా సరఫరా చేసి భగీరథ తాగు నీటిపై బిల్లులు వేయడం సరికాదని,ఇది అసమర్థపాలనకు ని దర్శనమని బీఆర్ఎస్ నాయకులు టి మురళీధర్‌గౌడ్, సత్తూర్ నారా యణగౌడ్,తూము శ్రీనివాస్‌రెడ్డి,మొహ్మద్ సాధిక్,ఆర్ చంద్రమౌళి, మనెమోని సత్యనారాయణ,మేకల సత్యనారాయణ, సత్తూర్ చంద్ర శేఖర్‌గౌడ్, గడ్డం యాదయ్య,మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు అజీజ్, గడ్డం ప్రేమ్‌కుమార్,రాము రాథోడ్,ఎండి యాసిన్, సత్తూర్ అశోక్ గౌడ్ విమర్శించారు.తాగునీటిపై గడచిన మూడేళ్ల కుళాయి బిల్లులను వసూలు చేయాలని ఏకపక్షంగా నిర్ణయం తీసు కుని సామాన్యుడిని తాగునీటికి కష్టాలు కల్గించడం కాంగ్రెస్ ప్రభుత్వానికి తగదని పేర్కొ న్నారు.మూడేళ్ల నీటి బిల్లుల్ని వసూలు చేయాలన్న ప్రభుత్వ నిర్ణ యాన్ని వ్యతిరేకిస్తూ బీఆర్ఎస్ నాయకులు శుక్రవారం భూత్పూర్ పట్టణ మున్సిపాలిటీ ముందు ధర్నా, నిరసన ప్రదర్శన నిర్వహించా రు.ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ మున్సిపాలిటీలో పాల కపక్షంతో సంప్రదింపులు చేయ కుండా,కౌన్సిల్ సభ్యుల అభిప్రా యాలు తీసుకోకుండా ఏకపక్ష నిర్ణయం తీసుకోవడం,భూత్పూర్ తైబ జార్‌ను రద్దు చేయడం వంటి చర్యలు ఏకపక్షంగా తీసు కున్నవేనని వారు స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకండా నినాదా లు చేశారు.రాష్ట్ర ప్రభుత్వం ఇలాంటి పజావ్యతి రేక చర్యల్ని మాను కొనక పోతే ప్రజా ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. అనంత రం మున్సిపల్ మేనేజర్ శంకర్‌నాయక్‌కు వినతి పత్రం సమర్పిం చారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు బాలకోటి,రామకృష్ణ,కోఆప్షన్ స భ్యుడు జాకీర్,నాయకులు ఎండి ఆహ్మద్,సత్తూర్ సురేష్‌గౌడ్, గొదు గు వెంకటరాజు,సత్తూర్ కృష్ణయ్యగౌడ్,సత్తూర్ తిరుపతయ్య గౌడ్, సత్తూర్ కరుణాకర్‌గౌడ్‌ఆగిరి సత్యం, మాల విఠల్‌దాస్ వెంకటేష్, బోల వెంకట్రాములు,ఎండి ఖదీర్ తదితరులు పాల్గొన్నారు.


ధర్నానుద్దేశించి మాట్లాడుతున్న నాయకుడు టి మురళీధర్‌గౌడ్


మున్సిపల్ మేనేజర్‌కు వినతిపత్రం సమర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

## దేవరకద్రలో వాసవిమాత పల్లకిసేవ..

**- ఘనంగా పల్లకిసేవ - అలంకరణలో దర్శనమిచ్చిన అమ్మవారు**

**దేవరకద్ర,అక్టోబరు 25 ప్రభాతవార్త:** దేవరకద్రలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో శుక్రవారం అమ్మవారి పల్లకిసేవ కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. ప్రతి శుక్రవారం అమ్మవారి పల్లకిసేవ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. అందులో భాగంగా నే ఈ పవిత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు.అలాగే అమ్మవారికి అభిషే క కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారిని పల్లకి లో తీసుకొని దేవస్థానం చుట్టూ ప్రదిక్షణలు నిర్వహించారు. పురోహి తుల వేధమంత్రాలు,భక్తులు హరినామశ్చరణల మద్య ఈ సేవ ముం దుకు కదిలింది. అనంతరం అమ్మవారికి అర్చకుడు హరిశంకరశర్మ అధ్వర్యంలో ప్రత్యేక అభిషేకాలు,అర్చనలు తదితర పూజలు నిర్వహిం చారు. ఈ సందర్బంగా వాసవిమాత అమ్మవారు భక్తులకు అలంకరణ లో భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులకు అల్పాహారం ఏర్పాటు చేశారు. అమ్మవారికి అభిషేకం నిర్వహించారు.

**ఘనంగా కుంకుమార్చన...** శ్రీ చక్రాలతో అమ్మవారికి కుంకుమార్చన పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. అలితా సహస్రనామపారాయణం కార్యక్రమాన్ని కూడ నిర్వహించారు. పంచామృతాలతో అమ్మవారికి ప్రత్యేక అభిషేక పూజ నిర్వహించారు.మహామంగళహారతి,ప్రసాదవితరణ తదితర కార్యక్రమాలను నిర్వహించారు. దేవస్థానం కమిటీ అధ్యక్షుడు కల్వకన్నయ్యశెట్టి,మహిళాసంఘం అధ్యక్షురాలు గుద్దేటి మంజులరాణీ, జిల్లా విశ్వహిందూ పరిషత్ అధ్యక్షుడు గుద్దేటి చంద్రయ్యలతో పాటు స్థానిక ఆర్యవైశ్యులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.


వాసవిమాత అమ్మవారికి పూజలు చేస్తున్న భక్తులు

## విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ భారీ ర్యాలీ

**ఆత్మకూరు అక్టోబరు 25 ప్రభాతవార్త :** రాష్ట్ర వ్యాప్తంగా విద్యారంగ సమస్యల పరిష్కరించాలంటూ శుక్రవారం రోజు మండల కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలో భారత విద్యార్థి సమాఖ్య ఆధ్వర్యంలో విద్యా ర్థులు భారీ ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని డిగ్రీ కళాశాల నుండి తహశీల్దార్ కార్యాలయం వరకు విద్యార్థులు భారీ ప్రదర్శన నిర్వహి స్తూ విద్యారంగ సమస్యలు పరిష్కరించాలంటూ నినాదాలు చేశారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయం ముందు జరిగిన విద్యార్థుల ధర్నాలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రాఘవ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గత శాసనసభ ఎన్నికలకు అంటే ముందు విద్యార్థుల సమ స్యలు పరిష్కరించేదుకు త్రికరణ చర్యలు చేపడతామని హామీ ఇచ్చిన ప్పటికీ నేటివరకు అమలుకాకపోవడం ఎంతవరకు సమంజసమని ఆ యన ప్రశ్నించారు.రాష్ట్రవ్యాప్తంగా డిగ్రీ,జూనియర్ కళాశాలల విద్యార్థు లకు పెండింగ్లో ఉన్నటువంటి ఉపకార వేతనాలను తక్షణమే మంజూరుచేయాలని లేని విద్యార్థిని విద్యార్థులు చదువుకు దూర మయ్యే పరిస్థితిలో నెలకొన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.ఆత్మకూరు పట్టణంలోని ప్రభుత్వం డిగ్రీకళాశాలలో కనీస వసతులు కరువై విద్యా ర్థి ని విద్యార్థులు ఇతర ప్రాంతాలకు విద్యను అభ్యసించేందుకు వెళ్లడం విచారకరమై ఆయన విజ్ఞప్తి చేశారు. గత రెండు నెలల క్రితం మఖ్తల్ శాసనసభ్యులు వాకిటిశ్రీహరి దృష్టికి డిగ్రీ కళాశాల సమస్యలు విన్నవించినప్పటికి కనీసం కార్యరూపం దాల్చేందుకు చర్యలు చేపట్టకపోవడం విచారకరమన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పెండింగ్లో ఉన్న ఉపకార వేతనాలను మంజూరు చేయడమే కాకుండా విద్యారంగ సమ స్యల పరిష్కారానికి తక్షణమే చర్యలు చేపట్టాలని లేనిపక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్ర మాలకు పునుకుం టామని ఆయన హెచ్చరించారు. అనంతరం ఆత్మకూరు తహశీల్దార్ చాంద్ పాషాకు సమస్యలతో కూడిన వినతి పత్రం సమర్పించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐనాయకులు చింటూ,వెంకటేష్,అనిల్ తదితరులతో పాటుగా పలువురు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.


ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆత్మకూరు తహశీల్దార్ కు వినతి పత్రం సమర్పిస్తున్న దృశ్యం

## రైతు పరిశ్రమ బిల్లు ఏర్పాటు చేయాలి రైతు సంఘం డిమాండ్

**ఆత్మకూరు అక్టోబరు25 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం రైతులను ఆర్థిక ఇబ్బందుల నుండి గట్టెక్కించాలంటే రైతు పరిశ్రమ బిల్లును ప్రవేశపెట్టా లని ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా రైతు ఐక్యమత్య సంఘం జిల్లా అధ్యక్షులు పాండురంగయ్య విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శుక్రవారం రోజు ఆత్మకూరు పట్టణంలోని ప్రభుత్వ అతిథి గృహంలో ఏర్పాటు చేసినటువంటి విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఎన్ని రాయితీలు ప్రకటించినప్పటికి వనగోరేది ఏమీ లేదని రైతు పరిశ్రమ బిల్లును రాబోయే బడ్జెట్ సమావేశాలలో ప్రవేశపెట్టి రైతులకు ప్రత్యేక ప్యాకేజీ ప్రకటిస్తే రైతులు ఆర్థిక పురోగతి సాధించలుగుతారని ఆయన అన్నారు. స్వామినాథన్ కమిషన్ సిఫార సులు అమలు కావాలంటే రైతులకు రైతు పరిశ్రమ బిల్లు ఏర్పాటు ఒక్క టే మార్గమని ఆయన అన్నారు. ఇప్పటికే రైతులు ఆర్థిక ఇబ్బందుల వల్ల వ్యవసాయాన్ని మొదలుకొని పరిస్థితులు నెలకొన్నాయని రాష్ట్రానికి అన్నం పెట్టే రైతులకు అన్ని విధాలుగా ఆదుకోవాలంటే కేవలం ఆర్థిక బిల్లులో రైతు పరిశ్రమ బిల్లును ఏర్పాటు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా రైతు ఐక్యమత్య సంఘం నాయకులు నాగన్న, తిరుపతయ్య ,సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న సంఘం నాయకులు

## రెండు ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

**వీపనగండ్ల అక్టోబరు 25 ప్రభాతవార్త :** మండలంలోని తూముకుంట గ్రామానికి చెందిన రెండు ఇసుక ట్రాక్టర్లు ఆ గ్రామ సమీపంలో ని వాగు నుండి అక్రమంగా ఇసుకను తరలిస్తుండగా స్పెషల్ పార్టీ పట్టుకొని వీపనగండ్ల పోలీస్ స్టేషన్ స్వాధీనం చేసినట్లు శుక్రవారం నాడు ఎస్సై కే రాణి తెలిపారు. ఆమె మాట్లాడుతూ రెండు ఇసుక ట్రాక్టర్లు ఎలాంటి పర్మిషన్ లేకుండా ఇసుకను తరలిస్తున్న విషయాన్ని గమనించి స్పెషల్ పార్టీ వాళ్లు పట్టుకోవడం జరిగిందని ఆమె తెలిపారు. ఈ ట్రాక్టర్ల పైన కేసు నమోదు చేయడం జరిగిందని ఆమె విలేకరులకు తెలిపారు. ఇకపై ఇసుక ట్రాక్టర్ యజమానులు అక్రమంగా ఇసుక ను తరలించకుండా ప్రభుత్వ అనుమతి తీసుకోవాలని ఆమె ఇసుక ట్రాక్టర్ల యజమానుల ను హెచ్చరించారు.


పోలీస్ స్టేషన్ లో ఉన్న ఇసుక ట్రాక్టర్లు

## ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



రూ.500లకే సిలిండర్ ధృవపత్రాలు అందజేస్తున్న దృశ్యం

**మక్తల్,అక్టోబరు 25 ప్రభాతవార్త :** ప్రజా సంక్షేమమే ధ్యేయం గా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తున్నదని మాజీ ఎంపిపి గడ్డం పల్లి హన్మంతు అన్నారు. మండలంలోని గడ్డంపల్లిలో శుక్రవా రం రూ.500లకు గ్యాస్ సిలిండర్ పథకం ప్రొసీడింగ్‌లను లబ్ధి దారులకు అందజేశారు. రాబోయే రోజుల్లో మరిన్ని సంక్షేమ పథకాలను అమలు చేస్తామని, ప్రజలు సద్వినియోగం చేసుకో వాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి లిం గప్ప, గ్రామస్తులు ఎం.రామాంజనేయులు, గుండప్ప, నాగేష్, యం.రాయప్ప తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఇంటిలో పొడిదినం పాటిస్తే ఆరోగ్యం


నీటి నిల్వ పాత్రలను పరిశీలిస్తున్న ఎంపిడిఓ

**బిజినపల్లి,అక్టోబరు25 ప్రభాతవార్త:**గ్రామాల్లో ప్రతి ఇంటి చు ట్టూ పరిసరాలు శుభ్రత పాటిస్తూ, ఇంటిలో నీటి నిల్వ పాత్రల ను ప్రతి శుక్రవారం పూర్తిగా శుభ్రంచేసి పొడిగా కొద్దిసేపు ఉం చడంతో దోమల లార్వా నియంత్రణ చేయవచ్చునని బిజినేపల్లి మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి.కతలప్ప అన్నారు. జిల్లా వైద్యారోగ్యశాఖ సిబ్బందిచే శుక్రవారం మంగనూరు గ్రా మంలో నిర్వహిస్తున్న పొడిదినం కార్యక్రమాన్ని పరిశీలించారు. ప్రతివారం పొడిదినం పాటిస్తే దోమల పుట్టుక, లార్వా నియం త్రణ చేయవచ్చునని ఇంటి యజమానులకు సూచించారు. దో మకాటు వ్యాధుల నియంత్రణతో ఆరోగ్యం లభిస్తుందన్నారు. కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్తలు టి. యాదగిరి, పి.జ్యోతి, ఆశా కార్యకర్తలు కృష్ణవేణి, పద్మ, అనిత, నాగమ్మ, గ్రామ పంచాయతీ సిబ్బంది ఖతల్ తదితరులు పాల్గొన్నారు.

## మాలపల్లె రామన్‌గౌడ్‌కు ఘన సన్మానం


మాలపల్లె రామన్ గౌడ్ ను సన్మానిస్తున్న గౌడ కులస్తులు

**కొత్తకోట అక్టోబరు 25 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వనపర్తి జిల్లా ఇంఛార్జిగా నియమితులైన మాలపల్లె రామన్ గౌడ్‌ను కొత్తకోట పట్టణ గౌడ సంఘం ప్రధాన కార్యదర్శి గడ్డం తిరుపతన్న గౌడ్, ఆనంద గౌడ్,నరసింహ గౌడ్ లు మర్యాదపూర్వకంగా కలుసుకొని శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. వనపర్తి జిల్లా పెబ్బేరు మండలం మాలపల్లె గ్రామానికి చెందిన రామన్ గౌడ్ నియామకం కావడం సంతోషించదగ్గ విషయమన్నారు. మీ నాయకత్వంలో బిసి సామాజిక వర్గానికి మేలు జరిగే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

# బాలల హక్కులను కాపాడుకోవాలి : బాలల హక్కుల కమిటీ

**వీపనగండ్ల అక్టోబరు 25 ప్రభాతవార్త :** 2006 చట్టం ప్రకారం బాలలకు కల్పించిన హక్కులను కాపాడుకోవాలని మండల ఇంఛార్జిగా అధికారి చంద్రశేఖర్,వీపనగండ్ల ఎస్సై కి రాణి కోరారు. వారు శుక్రవారం నాడు వీపనగండ్ల ఎంపీడీఓ కార్యాలయంలో జరిగిన మండల స్థాయి బాలల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా శిశు సంక్షేమ అధికారి లక్ష్మమ్మ బాలల హక్కుల పరిరక్షణ కమిటీ అధ్యక్షులు వెంకటేష్,వీపనగండ్ల ఎంపీడీఓ శ్రీనివాసరావు వైద్యాధికారి రాఘవేందర్ తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో జీరో నుండి 18 సంవత్స రాల వయసు కలిగినటువంటి బాల బాలికలను చట్టంలో ఉన్న అంశాలపై వాళ్లకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది అని వారు అభిప్రాయపడ్డారు. ఆడపిల్లలకు చిన్న వయసు లోనే దాంపత్య జీవితం ఎక్కువ కాలం సాగడం లేదు అని వారు అభిప్రాయపడ్డారు. అంతేగాక భృణ హత్యలు ఎక్కువగా కొనసాగు తున్నాయని వాటిని నివారించవలసిన అవసరం ఎంతైనా ఉన్నదని వారు అభిప్రాయపడ్డారు. మైనర్ బాలికలకు వివాహాలు చేయడా నికి వారి తల్లిదండ్రులు ప్రోత్సహిస్తే గ్రామాలలో ఉన్న బాలల పరిరక్షణ కమిటీలు తక్షణమే పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని ఆ విధంగా సాధ్యం కాని ఎడల చరవాణి ద్వారా కానీ వాట్సాప్ లో సమాచారం ఇస్తే తక్షణ వాటిని నిలుపుదల చేయడానికి ప్రయత్నం జరుగుతుందని వారు అభిప్రాయపడ్డారు. వీటిని అదపు చేయడం కోసం మండల స్థాయిలో కూడా బాలల హక్కుల పరిరక్షణ కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందని దీనికి మండల ప్రత్యేక అధికారి చైర్మన్ గా శిశు సంక్షేమ మండల అధికారి కన్వీనర్ గాను మిగతా అధికారులు సభ్యులుగా కొనసాగడం జరుగుతుందని ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి వెల్లడించారు. ఈ సమావేశం మండల ఎంపీడీఓ శ్రీనివాసరావు అధ్యక్షతన జరగగా శిశు సంక్షేమ అధికారి లక్ష్మీ నారాయణమ్మ ,ఎంఈఓ నరసింహా ,మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు కాంతమ్మ ,వ్యవసాయ అధికారి డాకేశ్వర్ గౌడు ,ఏపీఎం బిచ్చన్న ,ఆశ అంగన్వాడీ వర్కర్లతో పాటు ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్సై కే రాణి


సమావేశానికి హాజరైన అధికారులు

## సైక్లింగ్ పోటీలలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులు



మాట్లాడుతున్న పీఈటీ గోపాలం

**మక్తల్ టౌన్,అక్టోబరు 25 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర సైక్లింగ్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు పి. మల్లారెడ్డి, బి.విజయకాంతరావు ఆదేశాల మేరకు జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి, విశ్రాంత పీఈటి బి.గోపాలం ఆధ్వర్యంలో జిల్లాస్థాయి సైక్లింగ్ పోటీలు ఈనెల 20న జరిగాయి. 10 కి.మీ రోడ్డు స్పీడ్ సైక్లింగ్ పోటీలలో శాంతినికేతన్ పాఠశాల విద్యార్థులు భార్గవి, లావణ్య, పల్లవి, రోహిత్ 14 సంవత్సరాలలోపు రోడ్డు సైక్లింగ్ పోటీలలో పాల్గొని అసమాన క్రీడా నైపుణ్యతను చాటారు. వీరు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల కరస్పాండెంట్ డివి చారి, పిఈఈటి అమ్రేష్ తెలి పారు. నవంబర్ 4 నుండి 6వరకు జరిగే పోటీలలో వీరు పాల్గొంటారని అన్నారు. ఎంపికైన విద్యార్థు లకు ఎస్పై భాగ్యలక్ష్మిరెడ్డి, ప్రధానకార్యదర్శి బి.గోపాలం మెడల్స్ అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ తెలిపారు.అలాగే ఎంపికైన విద్యార్థులను, అందుకు కృషి చేసిన పీఈటి అమ్రేష్ ను ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, రాష్ట్ర సైకిల్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు మల్లారెడ్డి, బి. విజయ కాంతరావు, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు తాన్‌సింగ్, బి.గోపాలం అభినందిం చారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ సమస్యల పరిష్కారమే తపస్ ధ్యేయం



ఉపాధ్యాయుల సభ్యత్వ నమోదు చేస్తున్న దృశ్యం

**ఊట్కూర్,అక్టోబరు 25 ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఉపాధ్యాయులు ఎన్నో సంవత్సరాలుగా అపరిష్కృతం గా ఉన్న సమస్యలను వెంటనే పరిష్క రించాలని తపస్ మండల అధ్యక్షులు కృష్ణ డిమాండ్ చేశారు. కృష్ణ ఆధ్వ ర్యంలో నూతనంగా ఎన్నికైన ఉపాధ్యా యులచే సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారం భించారు. సమస్తపూర్, కొల్లూరు, చిన్నపొర్ల, ఎడివెల్లి, మల్లేపల్లి, పెద్దపొర్ల, నాగిరెడ్డిపల్లి, పులిమామిడి, అవుసలోనిపల్లి, మగ్దుంపూర్, ఎర్గట్‌పల్లి, బాపూర్ గ్రామాలలోని నూతన ఉపాధ్యాయులచే సభ్యత్వం నమోదు చేశారు. తపస్ గౌరవా ధ్యక్షులు రామచంద్రయ్య మాట్లాడుతూ తెలంగాణలో నూతన ప్రభుత్వం ఏర్పడిన 100 రోజుల్లోనే మూడు డిఏలు అమలు చేస్తామని ప్రకటించడం జరిగింది. కానీ ఇప్పటి వరకు ఒక డిఎకూడా ప్రకటించ లేదు. ప్రభుత్వం వెంటనే స్పందించి పెండింగ్‌లో ఉన్న డీఏలను,పిఆర్‌సి, ఇతర బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో తపస్ మండల ప్రధానకార్యదర్శిగోపాల్, నరసింగ ప్ప,బస్వేష్, పృథ్వీరాజ్,నర్సింలు, ఆనంద్,స్వప్న, కిరణ్, హాజీబాబా, శివరాజ్, సంతోష్, అనిత, మహేష్, శివాణి, స్వరూపరాణి, గోదావరి, మంజుల పాల్గొన్నారు.

## ప్రాథమిక పాఠశాలను సందర్శించిన ఎంఈఓ



పాఠశాలను సందర్శించిన ఎంఈఓ

**కృష్ణ,అక్టోబరు 25 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠ శాలను ఎంఈఓ నిజాముద్దిన్ సందర్శించి, ఆ పాఠశాల ప్రధానో పాధ్యాయులు ఎస్. తాయప్పను కలిసి భవన స్థితి గతులను పరిశీ లించి భద్రత పరమైన సూచ నలు చేశారు. తదనం తరం 3,4,5 తరగతుల విద్యార్థుల సామర్థ్యాలను పరీక్షించారు. అభ్యసన సామర్థ్యాల మెరుగుదలకు ఉపాధ్యాయులు దేవేంద్ర మ్మ, తబుస్సుమ్‌లకు అవసరమైన సలహాలు చేసి వారిని ఉత్సాహపరిచారు.

## బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులకు వీడ్కోలు



**మక్తల్,అక్టోబరు 25 ప్రభాతవార్త:** మండలంలోని కర్ని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో చాలా కాలంగా విధులు నిర్వహించి, ఇటీవల జరిగిన ఉపాధ్యాయ బదిలీ ప్రక్రియలో భాగంగా ఇతర పాఠశా లలకు బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులకు శుక్రవారం పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయు లు, గ్రామస్తులు ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులు అశోక్‌కుమార్, శ్రీలత,తిరుమల, శ్వేతలను జిహెచ్ఎం వెంకటయ్యగౌడ్, ప్రధానోపాధ్యాయుడు జి.రమేష్ ఆధ్వర్యంలో పూలమాలలు,శాలువాలతో ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. దాదాపు గత ఐదేళ్ల కాలంలో పాఠ శాలతో, పాఠశాల విద్యార్థులతో, గ్రామంతో తమకున్న ప్రత్యేక అనుబంధాన్ని మరోసారి గుర్తు చేసుకుని ఉపాధ్యాయులంతా కన్నీటి పర్యంతమయ్యారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు డి. వెంకటేష్, మారుతి, ప్రతిభ, రమ్య, కల్పన, ఆశాజ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న స్నేహితులు

**మాగనూరు,అక్టోబరు 25 ప్రభాతవార్త :** మండల కేంద్రంలో వారం రోజుల క్రితం బులిమిని రమేష్ అనారోగ్య కారణంగా మరణించారు. అందుకుగాను ఆ కుటుంబానికి అండగా తమ స్నేహితులు 2004వ సంవత్సరానికి చెందిన పదవ తరగతి స్నేహితులందరూ కలిసి ఆ కుటుంబానికి అండగా రూ.50 వేల ఆర్థిక సహాయం అందించడం జరిగింది. తమ స్నేహితుని కోల్పోయినందుకు ఐదు నిమిషాలు మౌనం పాటిస్తూ రమేష్ ఆత్మ ఎప్పుడూ శాంతించాలని కోరుకున్నారు. కార్యక్రమంలో గ్రామ ప్రజలందరూ ఆర్థిక సాయం అందించినందుకు గాను ఇలాంటి కార్యక్రమాలు చేయడం ద్వారా మానవ త్వం చాటుకున్నారని తమ స్నేహితుని కుటుంబానికి ఎప్పుడు అండగా ఉంటారని హర్షం వ్యక్తం చేశారు.

## జిల్లా కలెక్టర్‌ను కలిసిన నూతన తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం సభ్యులు

**గద్వాల అక్టోబరు 25 ప్రభాతవార్త:** జిల్లాలో నూతనంగా ఎన్నిక కాబడిన తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్‌ను టీజీవో కమిటీ సభ్యులు కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ ను మర్యాదపూర్వకంగా కలిసి సన్మానిం చడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ నూతన కమిటీ సభ్యులకు శుభా కాంక్షలు తెలియజేశారు. నూతన కమిటీ సభ్యులు ఉద్యోగుల అంశాలతో పాటు జిల్లా అభివృద్ధి పనులలో భాగ స్వామ్యం అందించాలని సూచించారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో టిజిఓ ప్రెసిడెంట్ ఎండి.రహీముద్దీన్, కార్యదర్శి శశిధర్‌రెడ్డి, అసోసి యేట్ ప్రెసిడెంట్ కె.వెంకటరాజారెడ్డి, వైస్ ప్రెసిడెంట్ రామచంద్రప్ప, భీమ్లా, సతీష్‌కుమార్, రాజేశ్వరి, జాయింట్ సెక్రెటరీ రామాంజనేయులు గౌడ్, మహమ్మద్ కలీం, ట్రెజరర్ వెంకటరెడ్డి, సెక్రెటరీ డా.యామిని, సాయి, ఆఫీస్ సెక్రెటరీ రాయుడు, కల్చరల్ సెక్రెటరీ పవన్‌కుమార్ తదితరులు ఉన్నారు.

## ఉదారత చాటుకున్న సిరిగిరి పట్నం దేవరాజ్

**గద్వాల అక్టోబరు 25 ప్రభాతవార్త:** గుడిసె కాలి కష్టాలలో ఉన్న జముల మ్మకు బుడగ, జంగాల హక్కుల పోరాట సమితి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సిరిగిరి పట్నం దేవరాజు మల్లికార్జున చారిలు 10వేలు నగదు,ఇచ్చి ఉదారతను చాటుకున్నారు. గద్వాల పట్టణంలో పిల్లిగుండ్ల కాలనీలో మంగళవారం రోజు బుడగ జంగాల జములమ్మ ఇల్లు పూర్తిగా కాలిపోవడం జరిగింది. ఈ విషయాన్ని తెలుసుకున్న సిరిగిరి పట్నం దేవరాజు పిల్లిగుండ్లకాలనికి వెళ్లి,పూర్తిగా కాలిపోయిన జములమ్మ గుడిసెను పరిశీలిం చడం జరిగింది.వారికి బియ్యం,బట్టలు నిత్యావసర సరుకులకు పదివేల రూపాయలు ఇవ్వడం జరిగింది. వారికి అన్నీ విధాలుగా అండగా ఉంటామని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో గద్వాల్ జిల్లా మాజీ అధ్యక్షుడు సిరిగిరి కృష్ణ, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బసన్న సంఘము నాయకులు పాల్గొన్నారు.

## ప్రపంచంతో పోటీ పడేలా చేస్తాం

(మొదటి పేజీ తరువాయి)

అవకాశాలు ఉంటే దేశంఅభివృద్ధి చెందుతుందని అన్నారు. మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి,అడ్వాన్స్ ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటులో వారి అనుభవం,సలహాలు, సూచనలు, ఆలోచనలు తెలిపారు. ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ జిల్లా చరిత్రలో సువర్ణ అధ్యాయం అని అన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి ఐటిశాఖ మంత్రి ఆలోచన చేసి ఐటిఐలలో అధునాతన కోర్సులు ప్రవేశపె ట్టాలని టాటా సంస్థతో ఎంఓయు కుదుర్చుకుని విద్యార్థులకు ప్రపంచ స్థాయి శిక్షణ ఇవ్వాలని అధునా తన కోర్సులను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. పెద్దపల్లి టాస్క్ సెంటర్ ఏర్పాటుకు మొదటగా మంజూరు చేయగా మహబూబ్‌నగర్‌లో రెండవది టాస్క్‌సెంటర్ ఏర్పాటుకు చేయాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలి పారు. ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో రెండు జాతీయ రహదారుల మధ్య డ్రై పోర్టు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లినట్లు తెలిపారు. మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మాట్లాడుతూ వలసల జిల్లాను అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుందని అన్నా రు. కృష్ణానది ప్రవహించే మక్తల్‌లో పరిశ్రమలు ఏర్పాటు చేయాలని అన్నారు. జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి మాట్లాడుతూ బాలికల ఐటిఐలో అడ్వాన్స్ ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటు సంతోషకరం అన్నారు. తొలుత బాలికల కొరకు ఆరు అధునాతన కోర్సులు నవంబర్ నుంచి ప్రారంభం అవుతాయని అన్నారు. బాలురు, బాలికల కొరకు భవనం, మౌలిక సౌకర్యాలు మంజూరైనట్లు తెలిపారు. ఇందులో 172 మందికి అవకాశం ఉందని, ఇప్పటికే 100 మంది అడ్మిషన్‌లు పూర్తయినట్లు ఇంకా 72 సీట్లు ఉన్నాయని, బాలికల రిజిస్టర్ చేసుకుని ఈనెల 30 వరకు దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో మైనార్టీ కార్పోరేషన్ ఛైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్రప్రతాప్, మున్సిపల్ ఛైర్మన్ ఆనంద్‌గౌడ్, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ మల్లు నర్సింహారెడ్డి, ముడా ఛైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మార్కెట్ కమిటి ఛైర్మన్ అనిత మధుసూదన్‌రెడ్డి పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వండి



ఆత్మకూరు ఆరవ వార్డులో బ్లీచింగ్ పౌడర్ పిచికారి చేయిస్తున్న మున్సిపల్ ఛైర్మన్ కమిషనర్

**ఆత్మకూరు అక్టోబరు25 ప్రభాతవార్త:** అంటువ్యాధులను నివారిం చేందుకుగాను పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని ఆత్మకూరు మున్సిపల్ ఛైర్పర్సన్ గాయత్రి రవికుమార్ యాదవ్ మున్సిపల్ కమిషనర్ శశిధర్ తదితరులు విజ్ఞప్తి చేశారు.డ్రైడే ఫ్రైడే కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రోజు ఆత్మకూరు పట్టణంలోని ఆరో వార్డులో ముమ్మరంగా పర్యటించి పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలో ఎక్కడ మురికి నీరు చేరిన తక్షణ మే మున్సిపల్ పాలకవర్గానికి గాని సిబ్బందికి గాని తెలియజ ేయాలని పరిసరాల పరిశుభ్రత ప్రాధాన్యంగా పనిచేయాలని ఆయన సూచించారు. ప్రజలు ఇళ్లల్లో ఎప్పటికప్పుడు నిలువ నీటి ని పారబోసి దోమల నివారణ కోసం తమ వంతు సహకారం అందించాలని వారు విజ్ఞప్తి చేశారు. పట్టణంలోని ప్రధాన వీధుల గుండా బ్లీచింగ్ పౌడర్ పిచికారి చేయించి పరిసరాల పరిశుభ్రతకు ప్రతి ఒక్కరు సహకరించాలని వారు సూచించారు. ఈ కార్యక్ర మంలో మున్సిపల్ వైస్‌ఛైర్మన్ విజయభాస్కర్ రెడ్డి వార్డు కౌన్సి లర్లు అశ్విని కుమార్, మహేశ్వరి, యాదమ్మ, రామకృష్ణ, తబస్సు బేగం తదితరులతో పాటుగా పలు శాఖలకు చెందిన అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా రైతు ధర్నాను విజయవంతం చేయండి

■టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గట్టు యాదవ్



విలేకరులు సమావేశంలో మాట్లాడుతున్న టిఆర్ఎస్ నాయకులు

**ఖిల్లాఘణపురం అక్టోబరు 25 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా కేంద్రం లో ఈ నెల 29న టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రజా రైతు అన్నాను విజయవంతం చేయాలని జిల్లా టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గట్టు యాదవ్, వనపర్తి మార్కెట్ కమిటీ ఛైర్మన్ లక్ష్మారెడ్డిలు పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలో వారు విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికా రంలోకి వచ్చిన తర్వాత ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను పక్కన పెట్టిందని,రైతులకు రెండు లక్షల వరకు రుణమాఫీ చేస్తా మని ఇంతవరకు చేయలేదని,రైతు పట్టుబడి ఎకరాకు 15000 ఇస్తామని ఇంతవరకు అందజేయలేదన్నారు.నిరుద్యోగులకు మహి ళలకు అందజేస్తామన్న పథకాలు ఇంతవరకు అందజేయాలేదని వారు విమర్శించారు. కొత్త పించన్లు, పాత పింఛన్ల పెంపుదల ఇంతవరకు చేపట్టలేదని యువకులు మహిళలు రైతులు అన్ని వర్గాల వారిని మోసం చేసిన కాంగ్రెస్ పార్టీని నిలదీసి ఇచ్చిన హామీలను నెరవేర్చుకునేందుకు యువకులు రైతులు మహిళలు పెద్ద మొత్తంలో ఈనెల 29న వనపర్తిలో నిర్వహించే ధర్నాకు తరలిరావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పి టిసి సామ్యా నాయక్ మండల పార్టీ అధ్యక్షులు రాళ్ల కృష్ణయ్య, సింగల్ విండోడైరెక్టర్ కృష్ణయ్యగౌడ్, జాత్రునాయక్, బాల ఆంజ నేయులుగౌడ్,మన్నెంగౌడ్, అంజలిరెడ్డి, బెస్త గోపాల్ పలువురు టిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# కేంద్ర సర్వీసుల శిక్షణాధికారుల బృందం ప్రత్యేక పర్యటన



జిల్లా లో పర్యటించిన కేంద్రం సర్వీసుల బృందం సభ్యులు

**గద్వాల అక్టోబర్25 ప్రభాతవార్త :** గద్వాల్ పట్టణంలో శుక్రవారం వివిధ కేంద్ర సర్వీసుల శిక్షణాధికారుల బృందం ప్రత్యేక పర్యటన నిర్వహించారు.ఈ బృందంలో ఐపిఎస్, ఐఎఫ్ఓఎస్, ఐసిఎల్ ఎస్, ఐఎస్ఎస్, ఐడిఎఎస్, ఐటిఎస్ విభాగాలకు చెందిన శిక్షణ లో ఉన్న అధికారులు పాల్గొన్నారు. పర్యటనలో భాగంగా ముం దుగా మున్సిపల్ కార్యాలయానికి వచ్చిన అధికారులు కార్యాల య కార్యకలాపాలను పరిశీలించారు.ఆర్.ఓ రాజేష్ కుమార్, ఇతర అధికారులు వీరికి శాలువాలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం సంస్థాన దీసుల కాలంలో నిర్మించిన లింగం బావి, చొక్కము బావి వంటి పురాతన నీటిమార్గాలను పరిశీలించి వాటి చరిత్ర, నిర్మాణ విలువలు తెలుసుకున్నారు. ప్రభుత్వ బాలికల ఉన్నతపాఠశాల పరిసర ప్రాంతంలోని వీధి వ్యాపారుల దుకాణా లను సందర్శించి, బ్యాంకుల ద్వారా వారికి అందించిన రుణాల వివరాలను స్వయంగా తెలుసుకున్నారు. వీధి వ్యాపారుల సంక్షే మం కోసం మెప్మా అధికారులు చేపట్టిన కార్యక్రమాలను పర్య వేక్షించారు. ఇందిరా మహిళాశక్తి కింద గాంధీ చౌక్ వద్ద ఏర్పాటు చేసిన క్రరీ పాయింట్ ను పరిశీలించిన అధికారులు, మహిళా సంఘాల అభివృద్ధికి సంబంధించి ప్రోత్సహిస్తున్న కార్యక్రమాల పై చర్చించారు. రాఘవేంద్ర కాలనీలోని చేనేత కార్మికుల ఇళ్లకు వెళ్లి చీరలు నేసేవిధానాన్ని ప్రత్యక్షంగా పరిశీలించారు. తరువాత స్థానిక పాఠశాల,సంఘాల పార్కునుసందర్శించారు. పర్యటనలో ఉన్న అధికారులు వికాస్(ఐపిఎస్),పలోవాయి విష్ణువర్ధన్‌రెడ్డి (ఐఎఫ్ఓఎస్),ఆదమ్ మోహి ఉద్దాన్ (జిఎల్,ఐపిఓఎస్), పుష్కర్ వర్మ (ఐపిఎస్), హర్షిత్ కుమార్ అలావత్ (ఎజిఎల్,ఐడిఎఎస్), రిషబ్ జైన్ (ఐఎఫ్ఓఎస్), సిమ్రన్ భరద్వాజ్(ఐపిఎస్), ఆదర్శ్ కె. (ఐటిఎస్),మనోజ్‌కుమార్‌యాదవ్(జిఎల్,ఐపిఎస్) లోకేష్ యాదవ్ (ఐపిఎస్),ఇంద్రజీత్ సిగ్రా(ఐఎఫ్ఓఎస్),డింపల్ యాదవ్ (ఐఎస్ ఎస్),బసవరాజ్‌ఎం.వాలికర్ (ఎజిఎల్,ఐపిఓఎస్),నికితా యాదవ్ (జిఎల్, ఐసిఎల్ ఎస్). ఈ పర్యటనలో ఆర్.ఓ. రాజేష్ కుమార్, మెప్మా అధికారులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# గద్వాల జాయింట్ కలెక్టర్‌కు ఘన సన్మానం



గద్వాల జాయింట్ కలెక్టర్‌ను సన్మానిస్తున్న నాయకులు

**వనపర్తి టౌన్ అక్టోబరు 25 ప్రభాతవార్త:** వనపర్తి అచలపక్ష ఐక్యవేదిక నాయకులు వారం రోజుల క్రితం గద్వాలలో జాయింట్ కలెక్టర్ లక్ష్మి నారాయణ (రెవెన్యూ) గా పదవి బాధ్యతలు చేపట్టిన వనపర్తి నియోజకవర్గం వాసి, వనపర్తి లోనే విద్యను అభ్యసించి ఎమ్ ఆర్ఓ నుండి అంచలంచలుగా ఎదిగి ఉమ్మడి మహబూబ నగర్ జిల్లా కలెక్టర్ సీఈఓ గా పనిచేసి పెద్దపల్లి,జె.సి నుండి ఇప్పుడు గద్వా ల జెసిగా వచ్చిన లక్ష్మీనారాయణ ని వనపర్తి జిల్లా అకిలపక్ష ఐక్యవేదిక నాయకులు,గద్వాల జిల్లా అచలపక్ష ఐక్య వేదిక నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి వారికి పూలబొకే ఇచ్చి శాలువాతో సత్కరించడం జరిగింది. అంతేకాక కొత్తకోట వాస్తవ్యులు శివ యాదవ్ ఇరిగేషన్ కార్యాలయంలో ఎ.ఈ గా నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టి గద్వాల లో జాయిన్ అయి నందుకు అతనికి జాయింట్ కలెక్టర్ ద్వారా సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఐక్యవేదిక ఉమ్మడి జిల్లా అధ్యక్షులు సతీష్ యాదవ్ మాట్లాడుతూ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అచలపక్ష ఐక్యవేదిక ఏర్పాటు చేసి విద్యార్థులను, ఉన్నత పదలలో ఆసీను లైన అధికారులను సత్కరించడం అనవాయితీగా జరుగుతుందని, అది కూడా వనపర్తి నియోజకవర్గ వాస్తవ్యులైన, మేము అన్నా అని పిలుచుకునే లక్ష్మీనారాయణ జాయింట్ కలెక్టర్‌గా గద్వాలలో జాయిన్ కావడం సంతోషకరమని అలాగే కొత్తకోట వాస్తవ్యులు శివ యాదవ్ కూడా ఎ.ఈ ఉద్యోగం తెచ్చుకుని గద్వాలలో జాయి న్ అయిన సందర్భంగా ఈ సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేయ డం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గద్వాల ఆర్డిఓ ఐక్య వేదిక ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు సతీష్ యాదవ్,బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు గంజిపేట రాజు, వనపర్తి కాంగ్రెస్ నాయకులు వెంకటేష్, టిడిపి రాష్ట్ర నాయకులు కొత్తగూళ్ల శంకర్,బీసీ నాయకులు గౌని కాని యాదయ్య,గద్వాల నాయకులు వెంకటేష్, అకేపోగు రాజు, ప్రవీణ్ కుమార్, రేకులపల్లి రాజు పాల్గొన్నారు.

# మైనర్ బాలిక మృతికి కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

◆ సిపిఐ కార్యదర్శి అంజనేయులు



సమావేశంలో మాట్లాడుతున్న సీపీఐ కార్యదర్శి ఆంజనేయులు

**గద్వాలఅక్టోబరు 25 ప్రభాతవార్త:** మైనర్ బాలిక వడ్డెర రాజేశ్వరి పై వేధింపుల కారణంగా ఆత్మహత్యయత్నం, ఆ తర్వాత బాలిక చావుకు బాధ్యులైన వారిపై ఆత్యనేరం కింద కేసులు నమోదు చేసి, వెంటనే అరెస్టు చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా కార్యదర్శి బి.ఆంజనేయులు మీడియా సమావేశంలో డిమాండు చేశారు. శుక్రవారం నాడు సీపీఐ జిల్లా కార్యాలయం గద్వాలలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి బి.ఆంజనేయులు మాట్లాడారు. బిజ్వారం గ్రామానికి చెందిన వడ్డెర రాజేశ్వరి రెడ్డి అనే పేరుమోసిన సిడ్ ఆర్గనైజర్ తన ఇంట్లో పనికి పెట్టుకోవడమే గాక బాలిక పైన దొంగతనం మోపి అవమానిస్తూ గద్వాల్ పోలీస్ స్టేషన్‌లో కాకుండా మల్దకల్ పోలీస్ స్టేషన్‌లో బాలికపై కేసు పెట్టి పోలీసులతో అనేక విధా లుగా టార్చర్ చేసి ఆ బాలికా ఆత్మహత్యయత్నానికి ఆ తరువాత కర్నూల్ హస్పిటల్ లో చికిత్స పొందుతూ మరణించడం జరిగిం దని ఈ యొక్క సంఘటన అత్యంత హేయమైన చర్యగా పేర్కొం టూ దీనికి పోలీసులు వత్తాసు పలుకుతూ బాలికను వేధింపులకు గురి చేయడమనేది పోలీసు వ్యవస్థకు పెద్ద మాయని మచ్చ తెచ్చిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి చట్ట విరుద్ధ ప్రయత్నాల చేసిన సీడ్ ఆర్గనైజర్ బండ్ల రాజశేఖర్ రెడ్డితో పాటు పోలీసు అధికారులు ఎవరైతే అమ్మాయి చావు కారణమైనారో వారి పైన జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ, సమగ్ర విచారణ చేసి చట్టబద్ధంగా కఠిన చర్యలు తీసుకోవాలని లేనిచో జిల్లా రాష్ట్ర స్థాయిలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలకు పూనుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యుడు కాసిం సిపిఐ నాయకులు ప్రకాశ్, కార్మిక నాయకుడు, ఎర్రన్న ఏఐఎస్ఎఫ్ నాయకులు అశోక్,లక్ష్మిరెడ్డి పాల్గొన్నారు.

## మత్స్యకారుల జీవనోపాధి మెరుగుపడాలి



మత్స్యకారులకు చేప పిల్లలను అందిస్తున్న వాకిటి ఆంజనేయులు

**బిజినపల్లి,అక్టోబరు25 ప్రభాతవార్త:** మత్స్యకారుల ఆర్థిక స్వావ లంబనే లక్ష్యంగా జీవనోపాధి మెరుగుపరిచేందుకు ప్రభుత్వం చేప పిల్లలను పంపిణీ చేస్తుందని మత్స్య సహకార సంఘం జిల్లా అధ్యక్షులు వాకిటి ఆంజనేయులు అన్నారు. మండలంలోని ఆరు గ్రామాలకు శుక్రవారం చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టా రు. వాకిటి ఆంజనేయులు మాట్లాడుతూ చేప పిల్లలను చెరువు ల్లో విడుదల చేయటం ద్వారా సహజంగా ఉత్పత్తి అయ్యే మత్స్య సంపదకు తోడు విడుదల చేసిన చేపలు కూడా పెరిగి మత్స్య సంపద వృద్ధి అవుతుందని చెప్పారు. మండలంలో మొత్తం 6 చెరువులకు గాను 170280 చేప పిల్లలను మత్స్యకారులకు అందించినట్లు మత్స్య సహకార సంఘం అధికారి గంగారామ్ వివరించారు. కార్యక్రమంలో జిల్లా మత్స్య సహకార సంఘం జిల్లా ఉపాధ్యక్షులు అల్లోజీ, డైరెక్టర్ వి.మంజుల రాములు, సొసైటీ అధ్యక్షులు నాగన్న, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## నేడు పాలక మండలి సభ్యుల ప్రమాణ స్వీకారం

**చిన్నచింతకుంట,అక్టోబరు 25 ప్రభాతవార్త:** ప్రముఖ పుణ్య క్షేత్రాలలో ఒకటైన శ్రీ కురుమూర్తి స్వామి దేవస్థాన ఈఓ మదనే శ్వర్‌రెడ్డి తెలిపారు.ఈ పాలకమండలి ప్రమాణ స్వీకారానికి స్థాని క ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరవుతు న్నట్లు ఆయన తెలిపారు. ఇటీవల శ్రీ కురుమూర్తి దేవస్థాన నూతన పాలక మండలి20మంది సభ్యులతో దేవాదాయ, ధర్మా దాయ శాఖ జిఓ జారీ చేసింది. శ్రీకురుమూర్తి దేవస్థాన జాతర మైదానంలో నూతనపాలక మండలి సభ్యులచేప్రమాణ స్వీకారం చేయనున్నట్లు ఆయన తెలిపారు. దేవస్థాన నూతన ఛైర్మన్‌గా గౌని గోవర్ధన్‌రెడ్డిఎంపికయ్యేఅవకాశం ఉన్నట్లు సమాచారం.

## నేడు కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

**చిన్నచింతకుంట,అక్టోబరు 25 ప్రభాతవార్త:** మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ లబ్దిదా రులకు శనివారం చెక్కులను పంపిణీ చేయనున్నట్లు తహసిల్దార్ ఎల్లయ్య తెలిపారు. ఈ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డి హాజరవుతున్న ట్లు ఆయన తెలిపారు. మండలంలోని 18 మంది కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ లబ్దిదారులు ఉదయం 10 గం.లకు స్థానిక తహసిల్దార్ కార్యాలయానికి చేరుకోవాలని ఆయన కోరారు.

## అక్రమ ఇసుక ట్రాక్టర్ పట్టివేత

**గోపాల్‌పేట అక్టోబరు 25 ప్రభాతవార్త:** ఏదుల మండలం నాగులపల్లి గ్రామానికి చెందిన మందపురం మనోజ్ తండ్రి పేరు లక్మయ అను వ్యక్తి తన సొంత ట్రాక్టర్ తో ఏదుల వాగు నుంచి ఏదుల గ్రామానికి ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక ను అక్రమంగా తరలిస్తుండగా పట్టుకుని కేసు నమోదు చేశామని గోపాల్ పేట ఎస్ఐపి నరేష్ కుమార్ తెలిపారు.

## గోవింద నామావళికి తరలిన మహిళలు

**నారాయణపేట టౌన్,అక్టోబరు 25 ప్రభాతవార్త :** తిరుమలలో రెండు రోజుల పాటు జరిగే గోవింద నామావళి కార్యక్రమానికి నారాయణపేట నుంచి బిజెపి మహిళా మోర్చా జిల్లా అధ్యక్షు రాలు లక్ష్మీ శ్యామ్‌సుందర్‌గౌడ్ ఆధ్వర్యంలో శుక్రవారం 40 మంది మహిళలు తిరుమలకు బయలుదేరారు.

## ప్రజా రైతు సదస్సుకు భారీగా తరలిరండి

**పెబ్బేరు అక్టోబరు 25 ప్రభాతవార్త:** వనపర్తి పాలకేంద్రం దగ్గర లో నిర్వహించే ప్రజా రైతు సదస్సుకు భారీగా తరలిరావాలని మండల అధ్యక్షులు వనం రాములు వివిధ గ్రామాలకు తిరుగు తూ జన సమీకరణ చేయాలని గ్రామాలలోని బిఆర్ఎస్ ముఖ్య నాయకులకు దిశా నిర్దేశం చేశారు. మండల టీమ్ అంత కలిసి కంచిరావుపల్లి బున్యాదిపురం కొత్త పాత సుగూర్ల బూడిదపాడు ,ఈర్లదిన్నె,పెంచికలపాడులలో పర్యటిస్తూ భారీగా తరలి వచ్చి సభను విజయవంతం చేయాలని కోరారు.మాజీ మంత్రి వర్యు లు నిరంజన్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సదస్సుకు ముఖ్య అతిథిలుగా ట్రబుల్ షూటర్ మాజీ ఆర్థికశాఖ మంత్రి వర్యులు సిద్దిపేట శాసనసభ్యుడు తన్నీరు హరీష్ రావు విచ్చేస్తున్నారని కాంగ్రెస్ 10నెలల పాలనలో రైతు భరోసా లేక,రుణమాఫీ కాక, అస్తవ్యస్తం అయిన రైతన్నల కోసం ప్రజారైతు సదస్సు నిర్వహి స్తున్నామని రైతులు ప్రజలు స్వచ్ఛందంగా తరలిరావాలని ప్రజలు విజయవంతం చేయాలని కోరారు.కార్యక్రమంలో పెద్దింటి వెంకటేష్, రాజశేఖర్, సోషల్ మీడియా కన్వీనర్ వడ్డె రమేష్,వీరస్వామి, మధు,పరుశరాంఅపరాల శీను ,వేకెన్రా ముదు గోపాల్ ,సాకలి మధు తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలపై అవగాహన కల్పించాలి

**పాన్‌గల్ అక్టోబరు25 ప్రభాతవార్త:** గ్రామాల్లో బాల్య వివా హాలను అరికట్టెందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని మండల ప్రత్యేక అధికారిణి డి ఆర్ డి ఓ ఉమాదేవి అన్నారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో పరిరక్షణ కమిటీతో సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాల్లో తల్లిదండ్రులకు అవగాహన కల్పించి బాల్య వివాహాలతో జరిగే నష్టాలపై అవగాహన కల్పించాలన్నారు. అదేవిధంగా మండలం లోని పూజారులకు సప్లయర్స్ బజంత్రి వాళ్లకు అవగాహన కల్పించాలన్నారు. బాల్య వివాహాలను ప్రోత్సహిస్తే వారిపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకుంటాయని తెలిపారు. అనం తరంపోస్టర్లను విడుదల చేశారు. తహశీల్దార్ సుభాష్ నాయుడు ఎంపీడీఓ గోవిందరావు, ఎంపీఓ రాఘురాం, ఎంఈఓ శ్రీనివా సులు, ఏపిఎం సక్రు నాయక్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రామయ్య ,అంగన్వాడి సూపర్వైజర్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ

**పాన్‌గల్ అక్టోబరు 25 ప్రభాతవార్త:** మండల పరిధిలోని మహ మ్మదాపూర్ గ్రామానికి చెందిన చిన్నపాగ శివకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైనా రూ.22 వేల 500 రూపా యల చెక్కును శుక్రవారం తాజా మాజీ సర్పంచ్ జయరాములు సాగర్ బాధితునికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాధితుడు అనారోగ్యానికి గురై మెరుగైన చికిత్స నిమిత్తం సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకోగా మంజూరు కావడం జరిగిందన్నారు.చెక్కు మంజూరుకు కృషి చేసిన జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ గోవర్ధన్ సాగర్, రాష్ట్ర ఎక్సైజ్ అండ్ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు కు బాధితుడు ఈ సందర్భంగా కృతజ్ఞతులు తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కృష్ణయ్య సాగర్ ,మాజీ వార్డు సభ్యులు కురమయ్య, రాములు ,కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజేందర్ గౌడ్, రాజు ,బారయ్య, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## మట్టి తరలిస్తున్న ట్రాక్టర్లపై కేసు నమోదు

**పాన్‌గల్ అక్టోబరు 25 ప్రభాతవార్త:** మండల పరిధిలోని కిష్టా పూర్ తాండ సమీపంలో ఎలాంటి అనుమతులు లేకుండా ఎర్రమొర్రం అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్లను శుక్రవారం స్పెషల్ పార్టీ పోలీసులు పట్టుకొని పోలీస్ స్టేషన్లో అప్పగిం చినట్లు ఎస్సై శ్రీనివాస్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల మేరకు తండా సమీపంలో గుట్టల్లో అక్రమంగా మట్టిని తరలి స్తున్న సమాచారం అందుకున్న స్పెషల్ పార్టీ పోలీసులు దాడు లు నిర్వహించి తండాకు చెందిన మూడవత్ మణి మూడవత్ దాసు జక్కుల నాగరాజు కు చెందిన ట్రాక్టర్లను స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేసి మైనింగ్ శాఖ అధికారులకు సమాచారం ఇచ్చినట్లు ఎస్సై తెలిపారు.

## ఎర్రబాలయ్య మృతి పట్ల మాజీ ఎమ్మెల్యే ఆల సంతాపం

**భూత్పూర్,అక్టోబర్ 25,ప్రభాతవార్త:** భూత్పూర్ మండలం అన్నాసాగర్ గ్రామ నివాసి ఎర్రబాలయ్య శుక్రవారం మృతి చెందాడు. విషయం తెల్సుకున్న దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి మృతుని ఇంటికి వెళ్లి ఎర్రబాలయ్య భౌతిక కాయం వద్ద శ్రద్ధాంజలి ఘటించి తన తీవ్ర సంతాపాన్ని తెలిపారు.మృతుని కటుంబ సభ్యుల్ని మాజీ ఎమ్మెల్యే ఆల పరామర్శించారు.

## పోలీస్ అధికారులకు వ్యాసరచన పోటీలు

**నారాయణపేట టౌన్,అక్టోబరు 25 ప్రభాతవార్త:** అక్టోబర్ 21 నుండి 31 వరకు పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు పోలీస్ అధికారులు, సిబ్బందికి వ్యాసరచన పోటీలు నిర్వహిం చారని అదనపు ఎస్పీ ఎండి రియాజ్ తెలిపారు. ట్రాఫిక్ కానిస్టే బుల్ నుండి ఐఏఎస్ వరకు సమాజంలో పోలీస్ ప్రతిష్టను మెరుగుపరచడంలో కీలక పాత్ర అనే అంశంపై ఎస్సై రైటింగ్ నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్ఐ నరసింహ, పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతి విద్యార్థి పోటీ తత్వాన్ని పెంపొందించుకోవాలి

**-విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో ప్రావీణ్యం పొందాలి : ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**



**కల్వకుర్తి, అక్టోబరు 25 ప్రభాతవార్త:** ప్రతి విద్యార్థి వారు ఎంచుకున్న క్రీడల్లో రాణించి రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని కల్వకుర్తి ఎమ్మెల్యేకసిరెడ్డి నారాయణరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం కల్వకుర్తి బీసీ గురుకుల పాఠశాలలో గత మూడు రోజులుగా నిర్వహించిన బాలికల అండర్ గ్రౌండ్ 17 క్రీడా పోటీల ముగింపు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. క్రీడా పోటీలను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ నాగమణి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ విద్యకు పెద్దపీట వేసి ప్రొత్సహిస్తుందన్నారు. ప్రతి విద్యార్థి జ్ఞానాన్ని సంపాదించాలని, సంపాదించిన జ్ఞానాన్ని ఉపయోగించుకొని అంచెలం చెలుగా ఎదగాలని ఆయన పేర్కొన్నారు. చిన్నతనం నుంచే ప్రతి విద్యార్థి పోటీ తత్వాన్ని పెంపొం దించుకోవాలన్నారు. విద్యార్థులు చదువుతో పాటు ఆటల్లో ప్రావీణ్యం సంపాదించాలని సూచిం చారు. విద్యార్థులు విద్యలో ప్రతిభను కనబరిస్తే గొప్ప అవకాశాలు వస్తాయని ఎమ్మెల్యే తెలిపారు. జ్ఞానాన్ని పెంపొందించుకునేందుకు ప్రతి విద్యార్థినులు కృషి చేయాలన్నారు. కష్టపడి చదివితే మీ లక్ష్యాలను అందుకోవచ్చునన్నారు. ఆర్థికంగా వెనుకబడిన ప్రాంతాల నుంచి వచ్చిన విద్యార్థినులు ప్రభుత్వం కల్పిస్తున్న వసతులను సద్వినియోగం చేసుకొని తల్లిదండ్రుల గురువుల నమ్మకాన్ని నిలబెట్టాలన్నారు. ఉమ్మడి జిల్లాలోని 16 బీసీ గురుకులాలకు చెందిన విద్యార్థినులు పాల్గొని ఉన్నత ప్రతిభను కనబరిచినట్లు జట్లు గెలుపొందాయని, గెలుపోటములు సమానంగా తీసుకొని ముందుకు సాగాలని విద్యార్థినులకు సూచించారు. అనంతరం గెలుపొందిన జట్లకు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడి బహుమతులను ప్రధానం చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర పొల్యూషన్ కంట్రో ల్ బోర్డు సభ్యులు ఠాకూర్ బాలాజీసింగ్, అడిషనల్ కలెక్టర్ దేవ సహాయం, ఆర్సీఓ వెంకట్‌రెడ్డి, నాయకులు నకినమోని వెంకటయ్య, మట్ట వెంకటయ్యగౌడ్, బీసీ బాలుర ప్రిన్సిపాల్ ఊషారాణి, సురేందర్‌రెడ్డి, కౌన్సిలర్లు సతీష్, బాలునాయక్, రవీందర్, మాజీ కౌన్సిలర్ మబ్బు రామరాజు, మాజీ సర్పంచ్ జిల్లెల్ల రాములు, కాటీక రామస్వామి, రమాకాంత్‌రెడ్డి, పుస్తకాల రాహుల్, ప్రిన్సిపాల్ నాగమణి, సీఐ నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

## నీలం గౌడ్‌పై ఫిర్యాదు



పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

**పెబ్బేరు, అక్టోబరు 25 ప్రభాతవార్త:** పెబ్బేరు పట్టణంలో 1980నుంచి కొనసాగుతున్న సంత స్థలాన్ని కబ్జా చేసేందుకుప్రయత్నిస్తున్నారని పెబ్బేరు సంత సభ్యులు, వేణుగోపాల స్వామి ఆలయ పరిరక్షణ సమితి సభ్యులు స్థానిక పోలీస్ స్టేషన్‌లో శుక్రవారం ఫిర్యాదు చేశారు. పట్టణా నికి చెందిన నీలంగౌడ్ అనే వ్యక్తి సంత స్థలంలో 30ఎకరాల భూమి కాజేసేందుకు కుట్ర చేస్తు న్నారని ఆరోపించారు. ఈమేరకు సంతకు అడ్డంగా గుంత తవ్వారని, శుక్రవారం తెల్లవారు జామున 50 మంది గుండాలతో వచ్చి భయభ్రాంతులకు గురి చేశారని తమ ఫిర్యాదులో పేర్కొన్నారు. పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన అనంతరం రెండు గంటల పాటు చౌరస్తాలో నిరసన వ్యక్తం చేశారు.

## బిఆర్ఎస్ హయాంలోనే నియోజకవర్గ అభివృద్ధి

**మక్తల్,అక్టోబరు 25 ప్రభాతవార్త:** బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే మక్తల్ నియోజకవర్గ అభి వృద్ధి జరిగిందని, గత పది నెలల కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నియోజకవర్గానికి ప్రత్యేకంగా చేకూరిన లబ్ది ఏది లేదని బిఆర్ఎస్ మక్తల్ పట్టణ అధ్యక్షుడు జుట్ల చిన్న హన్మంతు అన్నారు. మక్తల్ పట్టణంలో శుక్రవారం నిర్వహించిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డిపై ఇటీవల స్థానిక ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి చేసిన వ్యాఖ్యలు సరికాదని ఆయన అన్నారు. గత 18 ఏళ్ల ప్రజా జీవితంలో చిట్టెం రామ్మోహన్‌రెడ్డి పట్ల నియో జకవర్గ ప్రజలు పూర్తి సంతృప్తితో ఉన్నారని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వంపై బురద చల్లి ప్రజ లకు ఇచ్చిన బూటకపు హామీలతో కాంగ్రెస్ ప్రభుత్వం గద్దెనెక్కిందని ఆయన అన్నారు. చిట్టెం కృషితోనే సంగంబండ, భూత్పూర్ రిజర్వాయర్లను పూర్తి చేసి నియోజకవర్గంలో దాదాపు లక్ష ఎకరాలకు సాగునీరు అందజేయడం జరిగిందన్నారు. డిగ్రీ కళాశాల, కోర్టు, 150 పడకల ఆసుపత్రి అన్నీ బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే పనులను మంజూరు చేయడం జరిగిందన్నారు. సమావేశంలో కౌన్సిలర్లు జగ్గలి రాములు, మొగులప్ప, బిఆర్ఎస్ నాయకులు జుట్ల శంకర్, నరసింహారెడ్డి, శివారెడ్డి, అశోక్‌గౌడ్, అన్వర్, మన్నన్ తదితరులు పాల్గొన్నారు.

## అరబిందో కంపెనీని కాలబెడ్తాం..

- రైతుల పొలాలకు వ్యర్థాలు వదిలితే ఊరుకోను..
- సంచలన వ్యాఖ్యలు చేసిన జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి

**మహబూబ్‌నగర్ బ్యూరో, అక్టోబరు 25 ప్రభాతవార్త:** అరబిందో ఫార్మా కంపెనీని రైతులతో కలిసి తగులబెడతామని ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్లలో క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పోలేపల్లి సెజ్‌లో ఏర్పాటు చేసిన అరబిందో కంపెనీ వ్యర్థాలను రైతుల పొలాలకు వదిలితే ఊరుకోనని తెల్చి చెప్పారు. వేలకోట్లు సంపాదిస్తూ రాజకీయల నాయకులను,అధికారులను కొంటామంటే ఇక మీదట కుదరదని ఇక్కడ ఉన్నది అనిరుధ్‌రెడ్డి అని పేర్కొన్నారు. డబ్బులుండే తమ వద్దే పెట్టు కోవాలని, పేద రైతుల జోలికి వస్తే వదిలే ప్రసక్తే లేదన్నారు. ఇటీవలే తిరుమలలో తెలంగాణ ప్రజలకు ప్రొటోకాల్ దర్శనం విషయంలో బాంబు పేల్చిన ఎమ్మెల్యే మరోసారి సంచలన వ్యాఖ్యలు చేసి వార్తల్లో నిలిచారు.

## కలెక్టర్ చేతుల మీదుగా గోడపత్రిక విడుదల

**నారాయణపేట టౌన్,అక్టోబరు 25 ప్రభాతవార్త :** 21వ అఖిల భారత పశుగణన ప్రారంభోత్సవం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రాష్ట్ర పశుగణన గోడ పత్రికను జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్ విడుదల చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ జిల్లా ప్రజలు ప్రతి పశువును మీ వద్దకు వచ్చిన సిబ్బం దితో నమోదు చేయించి వారికి సహకరించాలని కోరారు. సమగ్ర పశుగణనను చేయించడం వలన రాబోయే కాలంలో పశువుల ఆరోగ్య పరిస్థితి మెరుగుపరిచి వాటి ద్వారా ప్రజ ు ఆర్థికంగా ఎదగడానికి దోహదపడుతుందని కలెక్టర్ తెలిపారు. జిల్లా పశువైద్య, పశు సంవర్ధక అధికారి డా. ఈశ్వర్‌రెడ్డి, పశు వైద్యాధికారులు అనిరుధ్ ఆచార్య, శ్రీనివాసులు ఉన్నారు.

## బాల్య వివాహాలను నియంత్రించాలి

**గోపాల్‌పేట అక్టోబర్ 25 ప్రభాతవార్త:** వయస్సు తక్కువగా ఉన్న పిల్లలకు బాల్య వివాహాలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని వనపర్తి జిల్లా వ్యవసాయ శాఖ అధికారి,గోపాల్ పేట మండల స్పెషల్‌ఆఫీసర్ గోవింద్ నాయక్ అన్నారు. శుక్రవారం గోపాల్‌పేట మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో మండల స్థాయి బాలల పరిరక్షణ కమిటీ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ, బాల్య వివాహాలు, బాల బాలికలపై వేధింపులకు ఎవరైనా పాల్ప డితే బాలల పరిరక్షణ కమిటీ వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. అలాగే బాల్యవివాహాలను చేసిన ప్రొత్సహించిన వారిపై చట్టపరమైనచర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. మండలంలోని వివిధ గ్రామాలలోబాలలపై అఘాయిత్యాలు జరిగితే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. అలాగే బాల్య వివాహాలు బాలల హక్కులను కాపాడు తామని అధికారులు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో మండల తహశీల్దార్ తిలక్ రెడ్డి, మండల ఎస్ఐ నరేష్ కుమార్, ఎంపీడీఓ శంకర్ నాయక్ వివిధ శాఖల మండల అధికారులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రతతో రోగాలు దూరం

**పాన్‌గల్ అక్టోబరు 25 ప్రభాతవార్త:** గ్రామాల్లో ప్రతి ఒక్కరు పరిసరాలను శుభ్రంగా ఉంచుకుంటే రోగాలను అరికట్టవచ్చని మండల ప్రత్యేక అధికారిణి డి ఆర్ డి ఓ ఉమాదేవి అన్నారు. డ్రైడే ఫ్రైడే కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండల పరిధిలోని దావూద్ ఖాన్ పల్లి గ్రామంలో పర్యటిం చారు. ఈ సందర్భంగా ఆమె ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరు తమ ఇంటితో పాటు పరిసరాల్లో మురుగునీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు. మురుగునీరు నిలువ ఉంటే దోమలు వ్యాప్తి చెంది సీజనల్ వ్యాధులు కలరా, మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా వంటి రోగాలు ప్రబలే అవకాశం ఉందన్నారు. అందుకు ప్రతి ఒక్కరు పరిశుభ్రతను పాటిస్తే దోమ లు వ్యాప్తి చెందకుండా రోగాలను అరికట్టవచ్చని కోరారు. అనంతరం అంగన్వాడీ కేంద్రాన్ని సంద ర్శించి రికార్డులను పరిశీలించారు. అదేవిధంగా మండల పరిధిలోని కేతపల్లి గ్రామంలో వైద్య సిబ్బంది డ్రైడే ఫ్రైడే చేయిస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంపీఈఓ గోవిందరావు కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రామయ్య, హెల్త్ అసిస్టెంట్స్ రామ్ చందర్ ఏఎన్ఎం , శ్రీలక్ష్మీ పంచాయతీ కార్యదర్శి పరుశరామ్ అంగన్వాడీ ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలి

**ఇటిక్యాల,అక్టోబరు 25 ప్రభాతవార్త :** మత్తు పదార్థాలకు యువత వాటికి దూరంగా ఉండాలని మత్తు పదార్థాలకు అటవాటు పడితే ప్రాణాలు పోతాయని సాంస్కృతిక కళాకారులు నక్కలపల్లి గ్రామంలో ఆటపాటల ద్వారా ప్రజలకు వివరించారు. జిల్లా కలెక్టర్ బి.ఎం సంతోష్, జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారి అరిఫుద్దిన్ సారథ్యంలో శుక్రవారం సాంస్కృతిక కళాకారులు పానుమసాలా గుట్కా నీవు తినబోకురా బిడ్డ అంటూ పాటలతో గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. పాన్‌మాసాలా గుట్కా నిరోధం, మాదకద్రవ్యాల నిర్మూలన, బాలకార్మిక నిర్మూలన అంశంపై పరిసరాల పరిశుభ్రత సీజనల్ వ్యాధులు రాకుండా జాగ్రత్తలు పాటించాలని గ్రామస్తులకు వివరించారు. కార్యక్రమంలో జిల్లా తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారుల ఇంఛార్జి ఎండి రాహుల్, కో ఆర్డినేషన్‌తో కేశవులు, భూపతి, కవిత,స్వామి, రమాదేవి, హజరత్, కృష్ణ పాల్గొన్నారు.

# స్థానికులకే ఉద్యోగాలు ఇవ్వాలి

◆ రాష్ట్ర ఐటిశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ◆ ఐటి పార్కును సందర్శించిన మంత్రి



కంపెనీ ప్రతినిధులతో మాట్లాడుతున్న మంత్రి శ్రీధర్‌బాబు

**మహబూబ్‌నగర్ బ్యూరో,అక్టోబరు25 ప్రభాతవార్త:** మహబూబ్ నగర్ నియోజకవర్గ పరిధిలోని దివిటిపల్లి, ఐటి పార్కును రాష్ట్ర ఐటిశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుతో కలిసి మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధు సూదన్‌రెడ్డి, మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌తో కలిసి సందర్శించారు. పలు కంపెనీ ల ప్రతినిధులతో ఐటి మంత్రి పలు అంశాలపై మాట్లాడారు. అమరరాజా కంపెనీ ప్రతినిధులతో మాట్లాడుతూ స్థానికులకే ఉద్యోగాలు ఇవ్వాలని సూచించారు. ఎమ్మెల్యే యెన్నం మాట్లా డుతూ రైతులకు ఇంకా కొంత భూసేకరణ పరిహారం అందలేదని చెప్పారు. వెంటనే రైతుల నుంచి భూసేకరణకు సంబంధించిన పరిహారం అందజేయాలని మంత్రి ప్రతినిధులకు ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లునర్సింహారెడ్డి, ముడాచైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మున్సిపల్ ఛైర్మన్ ఆనంద్‌గౌడ్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి వినోద్‌కుమార్, జెసిఆర్ శివప్రసాద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాల వద్ద ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలి

◆ జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ



అధికారులతో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ

**గద్వాల అక్టోబరు25 ప్రభాతవార్త:** వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ అన్నారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలోని తన ఛాంబర్‌లో వానాకాలం వరి ధాన్యము సేకరణకు సంబంధించి ధాన్యం కొను గోలు కమిటీ అధికారులతో సన్నాహక సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ఎలాం టి ఇబ్బందులు కలగకుండా వానాకాలం వరి ధాన్యం కొనుగోలు చేపట్టాలని సూచించారు. గ్రేడ్-ఎ రకానికి క్వింటాలుకు 2320 సాధారణ రకానికి2300 మద్దతు ధర ఇవ్వానున్నట్లు తెలిపారు. జిల్లాలో2.00 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కేంద్రా లకు వచ్చే అవకాశం ఉందన్నారు. ధాన్యం కొనుగోలు సజావుగా నిర్వహించేందుకు జిల్లాలో 59 కేంద్రాలు కేంద్రాలను ఏర్పాటు చేస్తామన్నారు. అవసరం మేరకు కొనుగోలు కేంద్రాలు పెంచు తామని అన్నారు. ముందుగా రైతులకు టోకెన్లు జారీ చేసి ధాన్యం కొనుగోలు చేయాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల వద్ద అవసరం మేరకు గన్ని బ్యాగుల కొరత లేకుండా చూసుకోవాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని వవెంటనే మిల్లులకు సరఫరా చేయాలని ఆదేశించారు. ఇతర రాష్ట్రాల నుంచి ధాన్యం వచ్చే అవకాశం ఉన్నందున చెక్‌పోస్టు ల గట్టి నిఘా ఏర్పాటు చేసి పర్యవేక్షించారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో తేమ కొలిచే యంత్రాలు, తర్పాలిన్లు, గన్నీ బ్యాగులు, త్రాగునీరు మరుగుదొడ్లు వంటి కనీస వసతులు ఉండాలని ఆదేశించారు. ఈ సమావేశానికి రెవెన్యూ డివిజనల్ అధికారి రామ్‌చందర్, జిల్లా పౌరసరఫరాల అధికారి స్వామి కుమార్, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ విమల, జిల్లా మార్కెటింగ్ అధికారిని పుష్పమ్మ, సక్రియ నాయక్, లిడ్ బ్యాంక్ మేనేజర్ అయ్యప్ప రెడ్డి, జిల్లా కోఆపరేటివ్ అధికారి శ్రీనివాస్, జిల్లా రవాణా శాఖ అధికారి, డిఎస్పి రైస్ మిల్లర్లు తదితరులు ఉన్నారు.

# సమాజంలో జర్నలిస్టుల పాత్ర కీలకం

**బిజినపల్లి,అక్టోబరు 25 ప్రభాతవార్త:** సమాజంలో జర్నలిస్టుల పాత్ర కీలకమని ఎస్సై కె.శ్రీనివాస్ అన్నారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్సై శుక్రవారం విలేఖరులతో మాట్లా డారు. సమాజ అభివృద్ధిలో పాత్రికేయుల పాత్ర కీలకమన్నారు. ఏదైనా ఘటన జరిగినప్పుడు ప్రజలకు ఉన్నది ఉన్నట్లుగా తెలియజేస్తే జర్నలిజంపై ప్రజలకు నమ్మకం పెరుగుతుంద న్నారు. ప్రభుత్వం ప్రజలు, యాజమాన్యం, ఉద్యోగుల మధ్య పత్రికలు వారధిగా పని చేస్తున్నాయన్నారు. పాజిటివ్ ఆలోచ నలతో పాత్రికేయులు ముందుకు సాగి నిర్మాణాత్మక పాత్ర పోషించాలని కోరారు. ప్రజలకు అర్థమయ్యే విధంగా వార్తలు రాయాలన్నారు. రాసే వార్తల్లో స్పష్టత ఉండాలని, ఊహించు కుని వార్తలు రాయవద్దని సూచించారు. జర్నలిస్టులు వార్తను ప్రచురించినప్పుడు దాని పర్యవసానాలను సైతం ఆలోచిం చాలని, ఇది సమాజాన్ని చైతన్యపరిచే జర్నలిస్టులకు ఉండాల్సి న ముఖ్య లక్షణమన్నారు. నేరం జరిగినప్పుడు ఊహించుకుని రాయొద్దని సూచించారు. జర్నలిస్టులు, మనం రాసే ప్రతి వార్తను లక్షలాది మంది చదువుతారని, వార్తలో అన్ని కోణాలను ఆవిష్కరించాలని సూచించారు. సమాజంలో నిత్యం జరుగు తున్న కార్యక్రమాలు, సంఘటనలు ప్రజలకు చేరవేయడంలో పాత్రికేయులు ముందున్నారని కొనియాడారు.

# చేనేత కార్మికుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

**మున్సిపల్ ఛైర్‌పర్సన్ గందె అనసూయ చంద్రకాంత్**



చేనేత కార్మికులకు చెక్కులు పంపిణీ చేస్తున్న దృశ్యం

**నారాయణపేట టౌన్,అక్టోబరు 25 ప్రభాతవార్త:** జిల్లాలో ఉన్న చేనేత కార్మికుల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తు న్నదని మున్సిపల్ ఛైర్‌పర్సన్ గందె అనసూయ చంద్రకాంత్, మార్కెట్ కమిటి ఛైర్మన్ శివారెడ్డిలు అన్నారు. నేతన్నకు చేయూ త పథకంలో భాగంగా శుక్రవారం ప్రభుత్వ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రభుత్వ చేనేత, జౌళిశాఖ ఆధ్వర్యంలో చేనేత కార్మికులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గ ఎమ్మెల్యే చిట్టెం పర్ణికరెడ్డి కృషి వల్ల గత మూడేళ్లుగా పెండింగ్‌లో ఉన్న నేతన్నకు చేయూత పథకం ద్వారా ప్రభుత్వం నుండి సుమారుగా రూ. 8 కోట్లు నేత కార్మి కులకు మంజూరు చేయించడం జరిగిందన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో చేనేత కార్మికులకు ప్రాముఖ్యత కల్పిస్తామ న్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్మన్ హరినారాయణ భట్టడ్, మార్కెట్ వైస్ ఛైర్మన్ కొనంగేరి హన్మంతు, పార్టీ పట్టణ అధ్యక్షుడు,కౌన్సిలర్ ఎండిసలీం, పేట చేనేత జౌళిశాఖ సహాయ సంచాలకులు బాబు, నాయకులు సరాఫ్ నాగరాజు, మారుతి, శంకర్, అంబు, చిట్టెం రాఘవేంద్రరెడ్డి పాల్గొన్నారు.

## జాతరలో పారిశుద్ధ్యంపై నిర్లక్ష్యం వద్దు



మాట్లాడుతున్న జిల్లా పంచాయతీరాజ్ అధికారి పార్థసారథి

**చిన్నచింతకుంట,అక్టోబరు 25 ప్రభాతవార్త:** నవంబర్ 2 నుండి ప్రారం భం కానున్న శ్రీ కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాలలో పారిశుద్ధ్యంపై నిర్లక్ష్యం వహించరాదని జిల్లా పంచాయతీరాజ్ అధికారి పార్థసారథి ఆదేశించారు. శుక్రవారం శ్రీ కురుమూర్తి స్వామి జాతర మైదానంలో పారిశుద్ధ్యంపై దేవరకద్ర, చిన్నచింతకుంట మండలాలలోని పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఈ బ్రహ్మోత్సవాలకు రాష్ట్ర నలుమూలల నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి వేలాదిగా తరలివచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండాపారిశుద్ధ్య పనులకు పకడ్బందీగా నిర్వహిం చాలని ఆయన సూచించారు. జాతరలో వెలిసే వివిధ దుకాణ సముదా యాలు, మాంసం దుకాణాల వద్ద పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాల న్నారు. జాతరలో ప్రతి దుకాణం ముందు చెత్తకుండీ ఏర్పాటు చేసుకు నేలా దుకాణదారులకు పలు సూచనలు చేయాలన్నారు. వివిధ శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ పరిశుభ్రత, మంచినీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. దేవరకద్ర, చిన్నచింతకుంట గ్రామ పంచాయతీలో పని చేస్తున్న 40 మంది పంచాయతీ కార్యదర్శు లతో పాటు పారిశుద్ధ్య కార్మికులు జాతర విధులను నిర్వహిస్తారని ఆయన తెలిపారు. పారిశుద్ధ్య పనులపై అధికారులు పర్యవేక్షణ ఉండాల న్నారు. జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్నిశాఖల అధికారులతో సమన్వయం చేసుకోవాలన్నారు. సమావేశం లో డివిజనల్ పంచాయతీరాజ్ అధికారి నసిరుద్దిన్, ఆలయ ఈఓ మహేశ్వర్‌రెడ్డి, సిసికుంట, దేవరకద్ర ఎంపిడిఓలు సుధాకర్‌రెడ్డి, శ్రీనివాసరాజు, ఎంపిఓ అనిల్‌కుమార్, సింగిల్‌విండో ఛైర్మన్ సురెంద ర్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## బిసిలకు అన్యాయం చేసే జిఓ 29ని రద్దు చేయాలి

**నారాయణపేట టౌన్,అక్టోబరు 25 ప్రభాతవార్త:** బిసిలకు తీవ్ర అన్యాయం చేసే జిఓ నం.29ని వెంటనే రద్దు చేయాలని నారాయణపేట మున్సిపాలిటీ మాజీ వైస్ ఛైర్మన్ బిజెపి జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ బార్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షుడు నందు నామాజీ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ జిఓ వల్ల నైపుణ్యం ఉన్న బిసి అభ్యర్థులకు ఉద్యోగ నియామకాల్లో తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. ఈ జిఓ కారణంగా 50 శాతం ఉన్న బిసిలకు 50 శాతం రిజర్వేషన్ దక్కితే 15 శాతం ఉన్న అగ్రవర్ణాల అభ్యర్థులకు 50 శాతం రిజర్వేషన్లు దక్కుతాయని ఇదెక్కడి న్యాయం అని ప్రశ్నించారు. బిసిలకు అన్యాయం చేసే 29 జిఓను వెంటనే రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

## ప్రధాని మోడీ ద్వారానే సుస్థిర పాలన

**వెల్దండ, అక్టోబర్ 25 ప్రభాతవార్త:** ప్రధాని మోడీ పాలనలోనే సుస్థిర పాలన సాధ్యమవు తోందని శంకం కొండ తండా బీజేపీ పార్టీ అధ్యక్షులు బాణావత్ అరుణ్ నాయక్ పేర్కొన్నారు. మండలంలోని నారాయణపూర్ గ్రామంలో ఆన్‌లైన్ ద్వారా బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా అరుణ్ నాయక్ మాట్లాడుతూ ప్రపంచ దేశాధినేతలు సైతం నరేంద్రమోడీ పాలనను హర్షిస్తున్నారన్నారు. గ్రామాల్లో బీజేపీ సభ్యత్వ నమోదు సంఖ్యను పెంచాలన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ పార్టీ అఖండ మెజార్టీ సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో భుజంగం, శ్రీను, మజిలాల్, చిరంజీవి, నరేష్, రాజుతో పాటు తదితరులు ఉన్నారు.

## ఘనంగా కేసీ గుప్త వర్ధంతి వేడుకలు

**కల్వకుర్తి, అక్టోబరు 25 ప్రభాతవార్త:** కల్వకుర్తి పట్టణం లోని వాసవీక్లబ్ భవన్‌లో కేసీ గుప్త వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. వాసవీక్లబ్ అధ్యక్షులు చిదిరే శ్రీనివాసులు ఆధ్వర్యంలో కేసీ గుప్త చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాసవీక్లబ్ వ్యవస్థాపకులు కేసీ గుప్త 11 మందితో ప్రారంభమై ఇప్పుడు దేశ విదేశాల్లో సైతం వాసవీ వ్యాప్తి చెందిందన్నారు. కార్యక్రమంలో రీజియన్ చైర్మన్ సత్యం, జిల్లా అధికారులు గుగ్గిళ్ల శంకర్,వాసవీక్లబ్ ప్రధానకార్యదర్శి కల్వఆంజనే యులు,కోశాధికారి దుగ్గి అశోక్, ఉపాధ్యక్షులు కొండూర్ కృష్ణయ్య, పి.సింహాద్రినరసింహగుప్త పాల్గొన్నారు.

## నాగర్‌కర్నూల్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్‌గా అంజయ్య

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, అక్టోబరు 25 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని నెల్లికొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్‌గా ఎం.అంజయ్యను నియమి స్తూ ఉన్నత విద్యమండలి ఇటీవల ఉత్తర్వులు జారీ చేసింది. అంజయ్య ప్రస్తుతం అదే డిగ్రీ కళాశాలలో గణితశాస్త్రఅసిస్టెంట్ ప్రొఫెసర్‌గావిధులు నిర్వర్తిస్తు న్నారు. ఈ సందర్భంగా కళాశాల అధ్యాపక బృందం, విద్యార్థులు అంజయ్యను ప్రిన్సిపాల్‌గా ఎంపిక చేస్తూ ఉత్తర్వులు జారీ చేయడంతో హర్షం వ్యక్తం చేస్తూ ఆయ నను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రిన్సి పాల్ అంజయ్య మాట్లాడుతూ కళాశాలలో 6 సంవత్స రాలుగా పనిచేస్తున్నందుకు కళాశాల స్థితిగతులపై పూర్తి స్థాయి అవగాహన ఉందని, కళాశాలను అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని ప్రిన్సిపాల్ పేర్కొన్నారు. ప్రిన్సిపాల్‌ను సన్మానించిన వారిలో అధ్యాపక బృందం, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులను వేగవంతం చేయండి

**మొదటి పేజీ తరువాయి భాగం..**

వారి బ్యాంకు అకౌంట్లలో పడేవని, అయితే గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఉపాధిహామీ నిధులను ఇతర పథకాలకు అక్రమంగా మళ్లించడంతో ఉపాధి హామీలో పని చేసిన కూలీలకు కూలీ డబ్బు లు రావడానికి నాలుగైదు నెలల సమయం పట్టేదని, దీంతో ఎక్కువ మంది కూలీలు ఉపాధి పనులపై విముఖత చూపే పరిస్థితి ఏర్పడి ందని అనిరుధ్‌రెడ్డి విమర్శించారు. దీనివల్ల ఉపాధి పనులకు కేటాయింపులు కూడా తగ్గిపోయాయన్నారు. అయితే తమ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కూలీ మొత్తాలను సాధ్యమైనంత త్వరగా చెల్లిస్తోందని పేర్కొన్నారు. ప్రస్తుతం గ్రామాల్లో వ్యవసాయ పనులు జరుగుతుండగా వేసవి కాలంలో ఎక్కువ మంది కూలీలు ఈ పథకంలో పాల్గొని పనులు చేసుకొనేలా వారిలో చైతన్యం తీసుకురావాలని సూచించారు. కాగా బాలానగర్‌లో ఉపాధిహామీ నిధులతో నిర్మించిన వైకుంఠధామాన్ని ప్రైవేట్ వ్యక్తులు కూల్చేశారని అధికారిక ఫోర్‌మెన్ కమిటీ తన నివేదికలో స్పష్టం చేసినా ఈ విషయంగా వారిపై కేసునమోదు చేసి చర్యలు ఎందుకు తీసుకో లేదని అనిరుధ్‌రెడ్డి ప్రశ్నించారు. ఈ విషయంగా పోలీసులకు ఫిర్యా దుచేసి బాధ్యులైన వారిపై చర్యలుతీసుకునేలా చూడాలని బాలా నగర్ ఎంపిడిఓను ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ సమావేశంలో జడ్చర్ల నియోజకవర్గంలోని ఆరు మండలాల ఎంపిడిఓలు, ఉపాధిహామీ ఎపిఓలు, టిఎలు, ఇసిలు పాల్గొన్నారు.

## జోగులాంబ అమ్మవారికి రూ. 3 కోట్ల 48 లక్షల 12 వేల ఆదాయం

**ఇటిక్యాల,అక్టోబరు25 ప్రభాతవార్త :** అలంపూర్ పట్టణంలో వెలసిన ఐదవ శక్తిపీఠం జోగులాంబ అమ్మవారి ఆలయంలో శుక్రవారం నిర్వ హించిన వేలం పాటలో రూ. 3 కోట్ల 48 లక్షల 12 వేల ఆదాయం సమకూరినట్లు ఆలయ అధికారులు తెలిపారు. వేలం పాటలో పూజా సామాగ్రికి రూ.1కోటి27 లక్షలకు మహేష్‌గౌడ్‌కు, వెంకట్రామ రెడ్డికి వాహన పార్కింగ్ కోసం రూ. 70 లక్షలు, మహేష్‌గౌడ్ చీరల వేలంకోసం రూ. 91 లక్షలు, కొబ్బరి చిప్పల నిర్వహణ వేలం కోసం రూ.91 లక్షలు, మోహన్ రమేష్ నాయుడుకు వసతి గదుల నిర్వ హణ కోసం రూ. 9 లక్షల 50 వేలు క్యాంటిన్ నిర్వహణ కోసం రూ.9 లక్షల 12 వేలు, టాయిలెట్స్ నిర్వహణ కోసం రూ. 7 లక్షల 20 వేలు, సుంకన్న వేలం పాటలో దక్కించుకున్నారు. వేలంపాట దక్కించుకున్న వారు వచ్చే ఏడాది నవంబర్ 30వ తేదీ వరకు కాల పరిమితి ఉంటుందని వివరించారు. టెండర్ దక్కించుకున్న వారు పై వాటిని నిర్వహించుకునేందుకు దేవస్థానం షరతులకు లోబడి నిర్వహించుకోవాలని ఆలయ అధికారులు తెలిపారు.

## అభివృద్ధి పనుల పురోగతిని వేగవంతం చేయాలి

- నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

**కల్వకుర్తి, అక్టోబరు 25 ప్రభాతవార్త:** అభివృద్ధి పనులను పూర్తి చేయడంలో అధికారులు అలసత్వం ప్రదర్శించవద్దని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ పేర్కొన్నారు. శుక్రవారం కల్వకుర్తి తహసీల్దార్ కార్యాలయంలో అధికారులతో కొండారెడ్డిపల్లి గ్రామంలో చేపడు తున్న అభివృద్ధి పనుల పురోగతిపై కలెక్టర్ ఆయా శాఖల అధికా రులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ బదావత్ సంతోష్ మాట్లాడుతూ వంగూరు మండలం కొండారెడ్డిపల్లి గ్రామంలో చేపడుతున్న అభివృద్ధి పనుల పురోగతిలో వేగం పెంచా లన్నారు. అభివృద్ధి, సంక్షేమ పనుల నిర్మాణ పనులను నాణ్యతతో పూర్తి చేయాలన్నారు. కొండారెడ్డిపల్లి గ్రామంలో ఇటీవలే సీఎం ఎనుముల రేవంత్‌రెడ్డిగ్రామంలో వివిధ అభివృద్ధి పనులకు శంకు స్థాపన చేసిన నిర్మాణ పనుల పురోగతిని సంబంధిత శాఖల అధికా రులతో కలిసి పరిశీలించారు. కొండారెడ్డిపల్లి గ్రామంలో రూ.2కోట్ల 50లక్షల నిధులతో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నిర్మాణం చేపడుతున్న పాలశీతలీకరణ కేంద్రాన్ని, కొండారెడ్డిపల్లి గేటు నుంచి కొండారెడ్డపల్లి గ్రామశివారు వరకు రూ.20కోట్ల నిధులతో 3.9కిలో మీటర్ల మేర నాలుగు లైన్ల రహదారి పనులను జిల్లా కలెక్టర్ పరిశీ లించి పురోగతి పనుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకు న్నారు. కొనసాగుతున్న నిర్మాణ పనుల స్థాయిల వివరాలను కలెక్టర్ స్వయంగా పరిశీలించి ఆరా తీశారు. వంగూరు గ్రామ శివారులో ప్రతిపాదించిన సోలార్ విద్యుత్ ప్లాంట్‌కు కేటాయించిన స్థలాన్ని రెవెన్యూఅధికారులతో కలిసి పరిశీలించారు. అదే విధంగా నాగర్ కర్నూల్ జిల్లాలోనినాగర్‌కర్నూల్, కల్వకుర్తి, అచ్చంపేట, కొల్లాపూర్ మున్సిపాలిటీలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న రోడ్లను మరమ్మత్తులు, నిర్మాణం చేసేందుకు రోడ్ల వివరాలను, ప్రతిపా దించిన ప్రణాళికలను జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అందించాలని నాలుగు మున్సిపాలిటిల కమిషనర్లను ఆదేశించారు. ఈ సమావే శంలో కల్వకుర్తి ఆర్డీఓ శ్రీను, కొండారెడ్డిపల్లి గ్రామ అభివృద్ధి పనుల నోడల్ అధికారి డాక్టర్ జీ.వి.రమేష , పంచాయతీరాజ్, ఆర్‌అండ్‌బీ, విద్యుత్ శాఖల అధికారులు, కమిషనర్లు, కల్వకుర్తి, వంగూరు మండలాల తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

## కల్వకుర్తి డివిజన్‌లో ఎక్సైజ్ అధికారుల విస్తృత దాడులు

- 600కిలోల నల్లబెల్లం స్వాధీనం
- 2బైకులు స్వాధీనం, ఐదుగురిపై కేసులు నమోదు
- కల్వకుర్తి ఎక్సైజ్ సీఐ వెంకట్‌రెడ్డి

**కల్వకుర్తి, అక్టోబరు 25 ప్రభాతవార్త:** కల్వకుర్తి డివిజన్‌లో ఎక్సైజ్ అధికారులు గత రెండు రోజులుగా విస్తృతంగా దాడులు నిర్వహి స్తున్నారు. కల్వకుర్తి సీఐ వెంకట్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం. గత రెండు రోజులుగా ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ టాస్క్‌ఫోర్స్ కల్వ కుర్తి ఎక్సైజ్ ఆధ్వర్యంలో విస్తృతంగా దాడులు చేపట్టామన్నారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐశారద ఆధ్వర్యంలోని ఎక్సైజ్ బృందం వంగూ రు మండలం కోనేటిపూర్ సమీపంలో తనిఖీలు నిర్వహించగా 10 లీటర్ల నాటుసారాపట్టుకొని బైక్ స్వాధీనం చేసుకొని ఒకరిపై కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ సీఐ వెంకట్‌రెడ్డి తెలిపారు. వంగూరు మండలం కిష్టంపల్లి సమీపంలో తనిఖీలు నిర్వహిస్తుండగా అక్రమం గా నాటుసారా తరలిస్తున్న వ్యక్తిని పట్టుకొని 10 లీటర్ల నాటు సారానుస్వాధీనం చేసుకొని బైక్‌లు సీజ్ చేసినట్లు సీఐ పేర్కొన్నారు. కల్వకుర్తి ఎక్సైజ్ ఎస్‌హెచ్‌ఓడీటీ ఎఫ్ బృందాల ఆధ్వర్యంలో ఊర్కొండ మండలం రాంరెడ్డిపల్లి,అమ్మపల్లి తాండల్లో ఎక్సైజ్ ఆధ్వ ర్యంలో నాటుసారా తయారీ స్థావరాలపై దాడులు జరిపి 400 లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేసి 12 లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. కల్వకుర్తి ఎక్సైజ్ బృందం మహబూబ్‌నగర్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందం సంయుక్త ఆధ్వ ర్యంలో తనిఖీలు నిర్వహిస్తుండగా అక్రమంగా నిలువ ఉంచిన 600 కిలోల నల్లబెల్లం 300 లీటర్ల ఊటను ధ్వంసం చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఎక్సైజ్ అధికారులు తడిసిన దాడుల్లో ఎక్సైజ్ సీఐలు వెంకటేశ్వర్‌రెడ్డి, బాలకృష్ణారెడ్డి, శారద, ఎక్సైజ్ ఎస్ఐలు సృజన్, అరుణ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## రేషన్ డీలర్లు ఈకేవైసీని వేగవంతం చేయాలి

**-తహసీల్దార్ కార్తీక్‌కుమార్**

**వెల్దండ, అక్టోబర్ 25 ప్రభాతవార్త:** రేషన్‌కార్డు కలిగి ఉన్న ప్రతి లబ్దిదారుడికి ఈకేవైసీ ప్రక్రియను వేగవంతం చేయాలని తహసీల్దార్ కార్తీక్‌కుమార్ అన్నారు. తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం మండలంలోని రేషన్‌డీలర్లతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. రేషన్‌కార్డు కలిగిన లబ్దిదారులు ఈకేవైసీని అప్‌డేట్ చేసుకోవాలని, చేయించుకొని యెడల రేషన్‌కార్డు ద్వారా అందించే సబ్సిడీ కట్ అవుతుందన్నారు. మండలంలో ఇప్పటికే 85శాతం ఈకేవైసీ పూర్తైందని, మిగిలిన 15 శాతాన్ని వేగవంతంగా పూర్తి చేయాలని, రేషన్‌డీలర్లు ఈకేవైసీ చేయని లబ్దిదారులను గుర్తించి వారికి సమాచారమందించి ఈకేవైసీ పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో డీటీ శ్రీనివాస్, రేషన్‌డీలర్ల సంఘం మండల అధ్యక్షులు జంగయ్య, కృష్ణయ్య, దేవేందర్, శ్రీనివాస్, శంకర్, రామస్వామి, కుచేలుడు, ఆర్‌కే.గౌడ్‌తో పాటు రేషన్‌డీలర్లు తదితరులు పాల్గొన్నారు.